
గురువులు
రమణ మహర్షి
ఉన్నది నలుబది-సద్విద్య


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120002136

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ రమణ మహర్షుల యుపదేశవాక్కులు గల

ఉన్నది నలుబది - సద్విద్య

(అనుబంధములతో)

[వచన శ్లోక ద్విపద వృత్త సముచ్చయము]

(రెండవ కూర్పు)

ప్రకాశకులు:


శ్రీ నిరంజనానంద స్వామి

సర్వాధికారి

శ్రీ రమణాశ్రమము

తిరువణ్ణామలై

1941



భగవాన్ శ్రీరమణ మహర్షులు

పరిచయము.

ఈ అరుణాచల క్షేత్రమున జ్ఞానతేజోమూర్తులై వెలయు భగవాన్ శ్రీ రమణమహర్షులు, భక్తులు వేడుకొనగా ద్రావిడమున "ఉళ్ళదునార్పదు" (ఉన్న సత్పదార్థమును గూర్చి నలుబది పద్యములు అని అర్థము) ను అనుగ్రహించిరి. వాని అనువాదమే ఈ గ్రంథము. ఇందలి వచనము శ్రీ యోగి రామయ్యగారు కోరఁగా శ్రీభగవానులచే స్వయంవిరచితము. ఇదిగాక శ్లోకములందును తెలుఁగు వృత్తములందును శ్రీభగవానుల రచనలు కతిపయములు కలవు.

కడమభాగము భగవద్భక్తులచే అనువదింపఁబడినది. అందు "ఉన్నది నలుబది" శ్లోకములు శ్రీకావ్యకంఠగణపతిమునిరచనము. "అనుబంధము" శ్లోకములు కొన్ని శ్రీలక్ష్మణశర్మగారి రచనము. "సద్విద్య" ద్విపద శ్రీ గ్రి|| లక్ష్మీనరసింహారావుగారిచేతను, వృత్తములు శ్రీ సోణాశా శేషురెడ్డిగారిచేతను, "సూక్తిసుధ" ద్విపద శ్రీకృష్ణ కౌండిన్యులచేతను రచింపఁబడినవి. "సూక్తిసుధ" వృత్తములు కొన్ని లక్ష్మీనరసింహారావుగారి రచనము, కొన్ని శేషురెడ్డిగారి రచనము.

ఉన్నది నలుబది

ఉపోద్ఘాతము.

1. సద్వస్తులక్షణమును దానినొందు నుపాయమును మేము తరించుటకై మాకుఁ జెప్పుమని మురుగఁ డర్థింపఁగ, ఘనుఁడైన శ్రీరమణుఁడు సంతసించి, అసత్యమైన జగజ్జాలము అంతమొందుచందమున "ఉన్నది నలుబది" ని సంగ్రహించి వచించెను.

శ్లో॥ సద్దర్శనం ద్రావిడ వాఙ్నిబద్ధం
మహర్షిణా శ్రీరమణేన శుద్ధం
ప్రబన్ధ ముత్కృష్ట మమర్త్యవాణ్యా
మనూద్య వాసిష్ఠమునిర్వ్యతానీత్॥

మంగళము.

1. ఉన్నది అనఁగా జ్ఞానరూపమైయుండు వస్తువు లేక, ఉన్నట్లు దోఁచు జ్ఞానము ఉండఁగలదా? ఆ సద్వస్తువు తలంపేదియులేక తలంపునకు మూలమైన హృదయ మను పేరుగల యాసత్యవస్తువును దలంచుట యెటులు? హృదయ మందది యుండునట్లు మన ముండుటయే స్మరణము.

సద్విద్య

ఉపోద్ఘాతము.

ద్వి॥ అరుణాచలరమణుఁ డనుభవగురుఁడు
కరుణ నఱవమునఁ గన్న గ్రంథముల
"ఉన్నది నలుబది" నున్న భావములు
గొన్నది తెలుఁగున మిన్న "సద్విద్య" ॥

కం॥ సద్వస్తు లక్షణం బెది?
విద్వన్నుత, దానిఁ బొందు విధమెయ్యదియో?
సద్వికసన మగులాగున
సద్విద్యను మాకు బోధ సలుపుము, తండ్రీ ॥

కం॥ అని మురుగఁను ప్రార్థింపఁగ,
విని రమణుఁ డసత్యమైన విశ్వముఁ ద్రోయన్
దనుఁ దా నెఱిఁగెడు మార్గముఁ
గన "నున్నది నలుబది" యను గ్రంథమొసఁగెన్

మంగళము.

ద్వి॥ ఉన్నది యొక్కటి యుండక యున్న
యున్నట్లు దోఁచుచేనుండుట కలదె?
ఉన్నది తలఁపెద్ది యుండక తలఁపు
లన్నిటికిని మూలమగు హృదయమున
నున్నదాన హృదయ మెన్న నెట్లవఁను ?
ఉన్నట్లు హృదిమననముండుటే స్మరణ ॥

శ్లో॥ సత్యాత్మ్యయాః కిన్ను విహాయ సత్త్వం ?
హృద్యేష చిన్తారహితో హృదాఖ్యః;
కథం స్మరామ స్తమమేయ మేకం ?
తస్య స్మృతి స్తత్ర దృఢైవ నిష్ఠా. ॥

2. మరణభయ మధికమైన యా పురుషులు భవ మరణ రహితమగు మహేశ్వరుని చరణములనే శరణముగఁ బొందఁగలరు. తమ సంగములతోఁ దామును జచ్చి అనఁగా మమతాహంకారములు నశించి చావులేక స్వరూపమై వెలుఁగువారు మరల మరణచింత నొందఁగలరా ?

శ్లో॥ మృత్యుంజయం మృత్యుభియాశ్రితానా ;
మహంమతి ర్మృత్యు ముపైతి పూర్వాం;
అథ స్వభావా దమృతేషు తేషు
కథం పున ర్మృత్యుధి యోఽవకాశః ? ॥

చ॥ కలయదిలేక యున్నటులు గన్పడు జ్ఞానము గల్గుచుండునా ?
తలఁ పిసుమంతలేని నిజతత్త్వము నిశ్చలమూలమైన హృ
త్స్థలమున నుంటఁ దా హృదయసంజ్ఞసమాఖ్యము; దాని నేవిధన్
దలఁతుము ? దానిఁబోలి యటఁ దా నిలువన్ స్ఫురణంబగున్ జుమీ ॥

ద్వి॥ మరణభీతిని జెందు మానవు లిలను
మరణభవరహిత పురనిర్మథనుని
చరణమే పొందఁగలరు శరణముగ ;
మరణింపఁగ నహముఁ జిరసంగములును,
మరణహీనబ్రహ్మమయులగువారు
మరల నొందఁగలరె మరణ చింతనను ? ॥

చ॥ మరణభయార్తులౌ పురుషమానులు చావుభవంబులేని శం
కరుని కృపాశరణ్యతను గాంతురు శ్రేయము; సంగమాలతో
మరణమునొందఁగా నహా, మమారణులౌచు స్వరూపమై సదా
పరఁగెడువారు చావునకు వంతను జెందుదురా ? వచింపుమా ॥

గ్రంథము

1. మనము లోకమున్నట్లు గనుటవలన బహువిధ శక్తులుగల యొక కారణకర్త కలఁడని యొప్పుకొనుట యందఱంగీకరింపఁ దగినది. నామరూపచిత్రములు, చూచేవారు, ఆధారవస్త్రము, వెలిగించే వెలుఁగు, ఇవి యన్నియుఁ దానే యగువాఁడు.

శ్లో॥ సర్వైర్నిదానం జగతోఽహమశ్చ
వాచ్యః ప్రభుః కశ్చి దపారశక్తిః;
చిత్రేఽత్ర లోక్యంచ విలోకితాచ
పటః ప్రకాశోఽప్యభవత్స ఏకః॥

2. జగత్తు జీవుఁడు ఈశ్వరుఁడు అను మూఁడు వస్తువులనుబట్టియే ఏ మతమును ఆరంభించేను. ఒక వస్తువే మూఁడగును. ఎప్పుడును మూఁడు మూఁడే అనుట అహంకారముండువఱకే. కనుక "నేను" (అహంకారము) చచ్చి తన స్థితిలోఁ దానుండుట యుత్తమము.

శ్లో॥ ఆరభ్యతే జీవజగత్పరాత్మ
తత్త్వాభిధానేన మతం సమస్తం;
ఇదంత్రయం యావదహంమతిస్స్యాత్,
సర్వోత్తమాఽహంమతిశూన్యనిష్ఠా॥

3. జగత్తు సత్యము కాదు అది మిథ్యాదృశ్యము, లోకము జ్ఞానము కాదు, జగము సుఖము కాదు, అని

గ్రంథము.

ద్వి॥ ఇల మనము గనుటవలన నున్నట్లు
పలువిధముల శక్తిగల మూలకర్త
కలఁడని యొప్పంగ వలయునుగాని;
నిలుచె చిత్రపటము వెలిఁగించు వెలుఁగ
ఖిలము తానేయగు కేవలుఁ డతఁడు॥

మ॥ కనుచుఁ సాంగముగాఁ బ్రపంచకమునుఁ గార్యంబుగాఁ బెట్టి, దా
నిని సర్వజ్ఞుఁ డొకండు కర్తయయి తా నిర్మించె, నాతండె కా
పనియుఁ గర్తయు మూలవస్తువనుచుఁ భావింతు రార్యుల్; పటం
బును నందుండెడు వస్తువుఁ వెలుఁగు చూపుఁ జూచువాఁ డాతఁడే॥

ద్వి॥ కన జగజ్జీవేశులను మూఁటిమూల
మునుబట్టి యేమతమును ముందు నిలుచె;
అనయమ్ము మూఁడుమూఁడని మూఁడు నొకటి
యనుట యహంకార మలరెడువఱకె;
కనుక నహమడఁగి తనయందు తాను
అనయముండెడుస్థితి యది యుత్తమంబు॥

చ॥ భువనము జీవుఁ డీశుఁ డను భ్రాంతను బట్టియె యేమతమ్మున
ద్భవమగు; వస్తువొక్కటియె భవ్యము మూఁడగు; మూఁడు నసత్యరూపముల్
అవుఁగద మూఁడుగాననుట యాయహమంతయునుం దనంతయే;
శివమగు నాయహమ్మణఁచి శీఘ్రమె తానుగఁ దాను నిల్చినన్ ॥

ద్వి॥ జగమిది సత్యమో సత్యము కాదో?
జగమిది జ్ఞానమో జ్ఞానము కాదో?

పలికి లాభమేమి? జగద్దృష్టితొలంగి, తన్నుఁదా నెఱింగి, యొకటి రెండును మాని "నేను" లేని స్థితి సర్వసమ్మతము.

శ్లో॥ సత్యం మృషా వా, చిదిదం జడం వా
దుఃఖం సుఖం వేతి ముధావివాదః
అదృష్టలోకా నిరహం ప్రతీతి
ర్నిష్ఠాఽవికల్పా పరమాఽఖిలేష్టా ॥

4. తాను రూపమైనచో జగదీశ్వరులును అట్లే కావచ్చును. తాను రూపము కానియెడల వానిరూపము నెవ్వరెట్లు చూడఁగలరు? కన్నులేక కనఁబడుట కలదా? తానే కన్ను; అదియో తుదిలేని కన్ను.

శ్లో॥ సరూపబుద్ధి ర్జగదీశ్వరేచ
సరూపధీరాత్మని యావదస్తి;
అరూప ఆత్మా యది కః ప్రపశ్యేత్
సాదృష్టిరేకాఽనవధిర్హి పూర్ణా ॥

5. దేహము పంచకోశాకారము. కనుక దేహమను పదములో నైదును అణఁగును. దేహము లేక లోకమున్నదా? దేహము లేకయే లోకమును గన్నవారు కలరా? చెప్పుము.

జగము సుఖంబౌనో జగము దుఃఖంబో ?
తగవు లాడుటయందు తగుఫల మేమి ?
మాని జగద్దృష్టి, మాని రెం డొకటి,
"నేను" లేనిస్థితియె నిఖిలసమ్మతము ॥

ఉ॥ వాదులు సత్యమా జగము వమ్మది మిథ్యయొ, జ్ఞానమా సుఖం
బేదియుఁగా దటంచనఁగ నేమిఫలంబగు? దృశ్యమందు నా
పాదితవిశ్వముం దొలఁచి, బాగుగఁ దా దను నెర్గి, యొండుగం
జేదియు, "నేను" లేనిదగు నీస్థితి నందఱు సమ్మతింపరే? ॥

ద్వి॥ రూపము తానైన, రూపముతోఁచు
నాపరమాత్మకు నఖిలమునకును;
తాను రూపము గానిచో, నెవ్వ రెట్లు
వాని రూపమ్మును గానఁగాఁ గలరు ?
మాని చూపును దృశ్యభానము గలదె ?
తానె చూ, పద్దియో దరిలేని చూపు ॥

చ॥ అరసెడు తాను రూపుఁ జయినట్లయినన్, భువనమ్ము నీకుఁ దోన్
వరుసగ నట్టివారె యనవచ్చును; భౌతికరూపహీను లె
వ్వరు నెటు వానిరూపములవైపురిఁ జూచుట? కన్నులేక రూ
పరయఁగనౌనె? తానయున, నద్దియె తాఁ దుదిలేని కన్నగున్ ॥

ద్వి॥ తను వైదుకోశాల నణఁగిన దానఁ
దనువను పదమునం దణఁగు నీయైదు;
తనువులేక కలదె తనకు జగమ్ము ?
తనువు లే కెవరైనఁ గనిరో జగమ్ము ?॥

శ్లో॥ యత్పఞ్చకోశాత్మక మస్తిదేహం
తదన్తరా కిం భువనంచకాస్తి?
దేహంవినా పఞ్చవిధం తదేతత్
పశ్యన్తి కేవా భువనం? భణన్తు॥

6. లోకము పంచవిషయాత్మకము, వేఱుకాదు. ఆ పంచవిషయములు పంచేంద్రియగోచరములు. ఆ పంచేంద్రియముల మూలముగ ఒకమనస్సే లోకమును ఎఱుంగుటచేత లోకము మనస్సే యగును. మనస్సులేక లోకము కలదా? చెప్పుము.

శ్లో॥ శబ్దాదిరూపం భువనం సమస్తం
శబ్దాది సత్తేన్ద్రియ వృత్తిభాస్యా;
సత్తేన్ద్రియాణాం మనసోవశేస్యా;
న్మనోమయం తద్భువనం; వదామః॥

7. లోకము, జ్ఞానము ఇవి యేకముగఁబుట్టి నశించినను, జ్ఞానముచేతనే లోకము వెలుఁగును. లోక జ్ఞానములకు భవ లయ (పుట్టు నశించే) స్థానమై భవ లయములు లేక వెలుఁగు పరిపూర్ణమైనదియే ఆవస్తువు.

శ్లో॥ ధియాసహోదేతి ధియాఽస్తమేతి
లోకస్తతోధీ ప్రవిభాస్య ఏషః;
ధీ లోక జన్మ క్షయధామపూర్ణం
సద్వస్తు జన్మక్షయశూన్యమేకం॥

తే-గీ॥ పంచకోశ స్వరూపమై పరఁగు దేహ;
మందుచే దేహమను పదమందు నైగు
నణఁగు; దేహంబు లేకయే యవని కలదె?
కాయ మదిలేక లోకముఁ గాంచి రెవరు?॥

ద్వి॥ పంచవిషయకరూపమ్మె జగమ్ము;
పంచేంద్రియములద్వారాన మది ప్ర
పంచము నెఱుఁగుటంబట్టి, మనమును
మించియుఁ గలదె ప్రపంచము? చెప్పుమ॥

తే-గీ॥ పంచవిషయాత్మకం బీ ప్రపంచ; మైన
ఇంద్రియములకు విషయమ్మె తెలియఁగనౌను;
ఏకమానసమే భువి నింద్రియముల
వలనఁ గనును; మనసులేక గలదె జగము?॥

ద్వి॥ లోక బోధము లివి యేకమై పుట్టి
యేకమై నశియించు; నిది యనుభూతి।
యైనను భువనమ్మె జ్ఞానభాస్యమగు
వీనికి భవ లయ స్థానమగుచును;
ఉదయాస్తమయముల నొందక వెలుఁగు
నదియె సంపూర్ణమైనది వస్తువగును

ఉ॥ జ్ఞానము లోక మేకముగఁ గల్గు నశించెడి; జ్ఞానలోకముల్
జ్ఞానముచేఁ బ్రకాశితము; జ్ఞానము లోకము పుట్టుగిట్టఁగా
స్థానము తానెయై భవము సంతతమున్ గనజీవితేశయో
తానెది పూర్ణమై వెలుఁగుఁ దత్త్వము యున్ రస్యగినుంచు వాచ్యమా॥

8. ఏ పేరును బెట్టి ఏ రూపమున నెవ్వరు భజించి నను, అది యా నామరూపరహిత పరిపూర్ణవస్తు దర్శనమునకు దారియైనను, ఆ సద్వస్తు తత్త్వమున తన యథార్థము నెఱింగి శాంతినొంది తన్మయమగుటయే సత్య దర్శనము.

శ్లో॥ భవన్తు సద్దర్శనసాధనాని
పరస్య నామాకృతిభిఃసపర్యాః
సద్వస్తుని ప్రాప్తతదాత్మభావా
నిష్ఠైవ సద్దర్శన మిత్యవేహి॥

9. ద్వంద్వములు, త్రిపుటులు ఇవి యెప్పుడును ఒకదాని నాశ్రయించి యుండునవి. అది యెదియని వెదకి మనస్సులోఁ జూడఁగ నవి వీడును; చూచినవారే తత్త్వమును జూచినవారు, కలఁత నొందనివారు.

శ్లో॥ ద్వన్ద్వాని సర్వాణ్యఖిలాస్త్రిపుట్యః
కించిత్సమాశ్రిత్యవిభాన్తి వస్తు;
తన్మార్గణేస్యాద్గలితం సమస్తం,
నపశ్యతాం సచ్చలనం కదాఽపి.॥

10. అజ్ఞానములేక జ్ఞానములేదు; జ్ఞానములేక

ద్వి॥ ఏనామమున నెవ రేరూపమునను
ధ్యానించిన, నది నామాకృతుల్ లేని
సత్యవస్తువుఁజూడ సాధనమైన,
సత్యవస్తువుయొక్క సత్త్వమునఁ దన
సత్యము నెఱిఁగి తా శాంతుఁడై యంగు
నిత్య ముండెడు నిష్ఠ నిజదర్శనమ్ము॥

సీ॥ అంతటఁ బరిపూర్ణమై వెలుంగుచునుండు-నదియె సద్వస్తువౌ; నట్టిదాని
కేరూపుఁగల్పించి యేపేరు నిడి భక్తి-నేరీతి నర్చింతురేని, యట్టి
పూజనంబులు, పరిపూర్ణమై నామరూ-పక్రియారహితమై పరఁగునట్టి
సత్యవస్తువుయొక్క సందర్శనమునకు-మార్గమేయైనను; మాటలుడిగి

తే॥ యట్టి సద్వస్తు తత్త్వంబు నరసి, దానఁ
దన యథార్థంబు నెఱిఁగి శాంతమును బొంది
తన్మయుం డగుటయె సత్యదర్శనంబు;
సాధనముచేత నయ్యది సాధ్యపడును।

ద్వి॥ రెండును త్రిపుటులు నుండు నొండొక్క-
యండను; లోన నే దని యాయొకటిని
వెదకి చూడఁగ నవి వీడును; తత్త్వ
విదులు చూచినవారు వదలిరి కలఁత.॥

తే॥ గీ॥ అరయఁ ద్రిపుటులు ద్వంద్వంబు లాశ్రయించి
యుండు నొకదాని; నది యెద్దియో మనమున
వెదకి చూడంగ నవి వీడు; వెదకి కనిన
వారె తత్త్వజ్ఞులు, కలఁత వదలినారు.॥

ద్వి॥ ఎఱుఁగమిని విడిచి యెఱుకయు లేదు;
ఎఱుకను విడిచి యా యెఱుఁగమి లేదు;

అజ్ఞానములేదు. ఆ జ్ఞానాజ్ఞానము లెవ్వరికని అన్వేషింపగా జ్ఞానాజ్ఞానముల కాధారమైన తన్నుఁ దాను దెలియు జ్ఞానమే జ్ఞానమగును.

శ్లో॥ విద్యాకథం భాతి నచేదవిద్యా?
విద్యాం వినా కిం ప్రవిభాత్యవిద్యా?
ద్వయంచ కస్యేతి విచార్య, మూల
స్వరూపనిష్ఠా పరమార్థవిద్యా ॥

11. ఎఱిఁగెడు తనను ఎఱుఁగక యితరము నెఱుఁగుట యజ్ఞానమే గాని జ్ఞానమగునా? జ్ఞాన ఇతరముల కాధారమైన తనను ఎఱింగినచో జ్ఞానాజ్ఞానములు నశించేను.

శ్లో॥ బోద్ధారమాత్మాన మజానతో యో
బోధః స కింస్యా త్పరమార్థ బోధః?
బోధస్య బోధ్యస్యచ సంశ్రయం స్వం
విజానత స్తద్ద్వితయం వినశ్యేత్. ॥

12. జ్ఞానాజ్ఞానములులేనిదే జ్ఞానమగును. ఎఱుఁగునది యథార్థజ్ఞానము కాదు. ఎఱుఁగుటకును ఎఱిఁగించుటకును అన్యము లేక తాను వెలుఁగుటవలననే జ్ఞానమగును. శూన్యము కాదని యెఱుంగుము.

శ్లో॥ నిద్రా న విద్యా, గ్రహణం న విద్యా;
గృహ్ణాతి కించి న్న యథార్థబోధే;

ఎఱుక యెఱుఁగమి యెవ్వరికని యూల
పురుషుఁడౌ తనను దా నెఱుఁగుటే యెఱుక. ॥

కం॥ జ్ఞానములే కజ్ఞానము
జ్ఞానం బజ్ఞతయులేక కలుగవు; మఱి యా
జ్ఞానాజ్ఞానములకు మొద
లే నని తనుఁ దా నెఱుంగుటే జ్ఞానమగున్. ॥

ద్వి॥ ఎఱుఁగు తన్నెఱుఁగక యితరము నెఱుఁగు
టెఱుఁగమియేగాని యెఱుక యదౌనె?
ఎఱుక కితరమున కిల్లగు తనను
ఎఱుఁగఁగఁ దెగిపోవు నెఱుక యెఱుఁగమి. ॥

తే॥ గీ॥ ఎఱుఁగు తన్నెఱుఁగ కితరమెఱుఁగు జ్ఞాన
మెఱుఁగమిని జేరునేగాని యెఱుకయగునె?
జ్ఞాన తదితరములకును స్థానమైన
తన్నెఱుంగఁగ నవి రెండు తామె పోవు. ॥

ద్వి॥ ఎఱుక కెఱుఁగమికిఁ బరమగునదియె
యెఱుకయా; నెఱుఁగునదే సత్యమైన
యెఱుక కానేరద; యెఱుఁగుటకైన
నెఱిఁగించుటకునైన నితరములేక
తాన వెలుఁగుటచే జ్ఞానమా నదియె;
కాని శూన్యమగునె? కాదు, తెలియుము. ॥

తే॥ గీ॥ జ్ఞానమజ్ఞానమునులేమి జ్ఞానమగును;
ఎఱుఁగునది కాదు సజ్జ్ఞాన; మెఱుఁగుటకును

నిద్రాపదార్థగ్రహణేతరాస్యా
చ్చిదేవవిద్యా విలసత్యశూన్యా. ॥

13. జ్ఞానమైన తానే సత్యము. నానాకారజ్ఞానము అజ్ఞానము. అసత్యమైన యీ జ్ఞానమును సత్యజ్ఞానమైన తనకన్న వేఱులేదు. పలుతెగల నగలు సత్యముకావు. అవి సత్యమైన బంగారమును వదలి యుండఁగలవా ? చెప్పుము.

శ్లో॥ సత్యశ్చిదాత్మా, వివిధాకృతిశ్చిత్
సిద్ధ్యేత్పృథక్సత్యచితో న భిన్నా;
భూషా వికారాః కిము సన్తి సత్యం
వినాసువర్ణం పృథగత్రలోకే ॥

14. "నేను" అను నుత్తమపురుషము ఉండినట్లైన, "నీవు" "వాఁడు" అను మధ్యమ ప్రథమపురుషములును ఉండును. ఉత్తమపురుషతత్త్వమును ఎఱుంగుటచేత "నేను" లేకపోఁగా, అవియులేక, యేకమై వెలుఁగునదియే తన స్వభావస్థితి యగును.

శ్లో॥ తద్వ్యష్టదో ర స్తది సంప్రతిష్ఠా ;
తస్మిన్ వినష్టేఽస్తది మూలబోధాత్,
తద్వ్యష్ట దస్త స్తతి వర్జితైకా
స్థితిర్జ్వలన్తీ సహజాత్మన స్స్యాత్ ॥

ఎఱుకఁ గలిగించేటకును లేకెదియు, తానె
వెలుఁగు జ్ఞానము ; శూన్యము వెలుఁగమగద. ॥

ద్వి॥ జ్ఞానమౌ తానె నిజము ; బహురూప
జ్ఞాన మజ్ఞానమే ; సత్యముకాని
జ్ఞాన మదియును సజ్జ్ఞాన మౌ తనను
మానివేఱునుగాదు తాను చూడంగ ;
పలు తెగనగలు నబద్ధ, మవియును
గలవె వేఱుగ సత్యకాంచనమునకు ? ॥

శా॥ జ్ఞానం బేకము తానె సత్య; మరయన్ నానాకృతిజ్ఞాన మ
జ్ఞానంబౌ; నది మిథ్య; యట్లగు మృషాజ్ఞానంబునున్ సత్యమౌ
జ్ఞానంబౌ తన కన్య మౌనె ? నగలున్ నానాకృతుల్ తెల్ల లం
దైనన్ గల్గునఁటయ్య వీడియును సత్యంబైన బంగారమున్ ? ॥

ద్వి॥ ఉన్నచో "నేన"ను నుత్తమపురుష
మున్నవి "నీ"వని యున్న మధ్యమము
మఱి "వాఁ"డను ప్రథమపురుష మదియును;
ఎఱుఁగంగ నుత్తమపురుషతత్త్వమును,
లేకపోఁగా నేను, లేక యవియును,
ఏకమై వెలుఁగుటయే స్వస్థితియగు ॥

ఉ॥ ఉండెనయేని "నే" ననెడు నుత్తమపూరుష, 'మీవు' 'వాఁడు' నా
నుండును మధ్యమప్రథమ; లుత్తమపూరుషతత్త్వమున్ గనన్,
ఉండదు "నేను"; తత్క్షణమ యుండక పోవును "నీవు" "వాఁడు"; తా
నిండివెలుంగు నేక మెది నిక్క మదే తన నైజరూపమౌ ॥

15. వర్తమానమునుబట్టియే భూతభవిష్యత్కాలములు నిలుచును. అవియును (ఆ భూతభవిష్యత్కాలములును) వానివాని కాలములందు వర్తమానమే యగును. కనుక వర్తమాన మొకటియే కలదు. "ఇప్పుడు" తత్త్వ మెఱుఁగక భూతభవిష్యత్తుల నెఱుఁగఁదలంచుట ఒకటి లేక యొంచేఁ దలంచుటయే యగును.

శ్లో॥ భూతం భవిష్యచ్చ భవత్స్వకాలే;
తద్వర్తమానస్య విహాయ తత్త్వం,
హాస్యా న కిం స్యాద్గతభావి చర్చా,
వినైకసఙ్ఖ్యాం గణనేవ లోకే? ॥

16. మనము లేక కాలమేది? దేశమేది? మనము దేహమనిన చో కాలదేశములకు లోఁబడఁగలము. మనము దేహమా? మనము ఇప్పుడు, అప్పుడు, ఎప్పుడు నొకరము. ఇక్కడ, అక్కడ, ఎక్కడ నేకమే; కనుక కాలదేశములులేని మనమే యున్నారము.

శ్లో॥ క్వ భాతి దిక్కాలకథా వినాఽస్మాన్?
దిక్కాలలీలేహవపుర్వయంచేత్,
నక్వాపి భామో? న కదాఽపి భామో?
వయంతు సర్వత్ర సదాచ భామః ॥

17. తన్నెఱుంగనివారికిఁ దన్నెఱింగినవారికిని దేహము నేనే. తన్నెఱుంగనివారికి దేహమంతయే (దేహముమాత్రమే) నేను. దేహములోనఁ దన్నెఱింగినవారికి హద్దు

ద్వి॥ గతభావికాలముల్ స్థితవర్తమాన
గతము; లవి జరగుకాలమునం దనియు
వర్తమానము గాన వర్తమానంబె
వర్తిల్లు నేకమై; వర్తమానగతి
నెఱుఁగక గతభావు లెఱుఁగఁదలంచె
తెఱుఁగు మొకటిలేక యెంచోట యుంచె॥

చ॥ పరఁగును వర్తమానమునుబట్టియె భూతము భావికాలముల్;
వరుసగ వానికాలముల వర్తిలు నయ్యది వర్తమానమే;
వఱలును వర్తమానమె ధ్రువంబుగ; "నిప్పుడు" మాత్రమున్నదే
యరయుట భూతభావిగతు లక్కట! యొక్కటి లేక యున్నదే॥

ద్వి॥ కనము మనల వీడి కాలదేశముల;
మనము దేహ మనిన మనము దాసులము
కాలదేశముల; కీకాయము మనమె?
లీలఁ జరించె ముక్కాలములందు
మన మిందు నందు నెందు నొకరమౌట,
మనమె దిక్కాలములను నించి కలము॥

చ॥ మనలనువీడి యెక్కడిది మాయను కాలము దేశ; మౌను మా
తనువన, లోఁబడంగలము తప్పక వానికి; నేనుమాయనుమా?
అనయము కాలదేశముల కావల నిప్పుడు నప్పు డెప్పుడున్
మన మొకరమ్మె యుండునది మానక యిప్పుట నప్పు టెప్పుటన్॥

ద్వి॥ తనువు నే నేయగుఁ దన్నుఁ దెలియని
మనుజుల కెఱిఁగిన మనుజులకైన;
తనువు మాత్రమె యెఱుఁగనివారి "నేను";
తనువులోఁ దన్నెఱింగినవారి "నేను"

లేక నేను తానుగఁ దోఁచెను. ఇదియే వీరల భేద మని తెలియుము.

శ్లో॥ దేహాత్మభావే జ్ఞజడౌ సమానా;
వేకస్య దేహే హృది దీప్త ఆత్మా
ఆక్రమ్య దేహంచ జగచ్చపూర్ణం
పరస్యామేయం తనుమాత్రమాత్మా॥

18. తెలియని వారికిని తెలిసిన వారికిని జగత్తు సత్యమగును. జ్ఞానహీనులకు లోకము మాత్రమే సత్యము. జ్ఞానులకు సత్యము లోకమున కాధారమై అరూపమై నిండియుండును. ఇదియె వీరలకుఁ గల వ్యత్యాసము.

శ్లో॥ అజ్ఞస్య విజ్ఞస్యచ విశ్వమస్తి
పూర్వస్య దృశ్యం జగదేవ సత్యం;
పరస్య దృశ్యాశ్రయ భూతమేకం
సత్యం ప్రపూర్ణం ప్రవిభాత్యరూపం ॥

19. విధి మతుల మూలవివేకము లేనివారికే విధి మతులు గెలుచే వివాదము కలదు. విధి మతులకు ఏక మూలమైన తనను ఎఱింగినవారు అవి తొలంగినవారు. వారు మరల వానిం జేరఁగలరా? చెప్పుము.

శ్లో॥ విధేః ప్రయత్నస్య చ కోఽపి వాద
స్తయోర్ద్వయోర్మూల మజానతాంస్యాత్;
విధేః ప్రయత్నస్య చ మూలవస్తు
సంజానతాం నైవ విధి ర్నయత్నః ॥

తనకెల్ల లేనిదై తానుగ వెలుఁగు ;
కనఁగ వీరలకును గల భేదమిదియు ॥

చ॥ తనుఁ గనుఁగొన్న వారికిని దక్కినవారికి "నేను" దేహమా
నవఁదగు; దేహమాత్రమగు నాత్మవివేకములేని వారికిన్ ;
దనువునఁ దన్నెఱుంగఁగను తానుగఁ దోఁచును "నేను" [illegible];
కనయ మిదే విభేదమని యందురు పెద్దలు వారిలోపలన్ ॥

ద్వి॥ జ్ఞాని కజ్ఞానికి జగము సత్యమగు ;
జ్ఞాన రహితులకు జగ మంతయె యది ;
జ్ఞాని సత్య మరూపమై నిండి, జగతి
స్థానమై యుండు ; భేద మిరువురకిది ॥

ఉ॥ లోకము సత్యమౌఁ దెలివి లోపము వారికి, [illegible] ;
లోకము మాత్రమే నిజము లుప్తవివేకుల ; [illegible]
శ్లోకులకున్ నిజంబతి విశుద్ధము లోకము [illegible]
పైకత నిండియుండు; నిదియే మన [illegible] ॥

ద్వి॥ విధి మతి మూలమ్ము వెదకనివారె
విధి మతులు జయించు వికటవాదకులు ;
వీని కొకే మూలమైన తె న్నెఱుఁగు
జ్ఞానులు వీడిరి వానిఁ జేరరిఁక ॥

తే॥ గీ॥ విధి మతుల మూల మెఱుఁగని వెట్టులందె
విధి మతులు గెలుచు వివాదవిషయమునుండు ;
విధి మతుల కేకమూలమై వెలయు తనను
ఎఱుఁగ నవిపోవు ; నావల నెట్లు కలుగు ?॥

20. చూచెడు తన్నుఁ జూడక తాను దైవమును జూచుట కనఁబడు మానసికదర్శనమే. తన్నుఁ జూచువాఁడే దైవమును జూచువాఁడఁట! తన మూలమును దాను మూలము పోయి (నష్టమై) కనువాఁడు. దైవము లేక తాను లేఁడు గదా!

శ్లో॥ యదీశితు ర్వీక్షణ మీక్షితార
మవీక్ష్య తన్మానసికేక్షణంస్యాత్,
నద్రష్టు రన్యః పరమో హి తస్య
వీక్షాస్వమూలే ప్రవిలీయ నిష్ఠా॥

21. తనుఁ దాఁ జూచుట తాను దైవమును జూచుట అను నానా శాస్త్రముల తాత్పర్య మేమనిన, తననుఁ దాను జూచుట యెటులు? తా నొకఁ డగుటవలనఁ జూడ సాగదనిన, దైవమును జూచుట యెటులు? తాను ఆహారమగుటయే.

శ్లో॥ ఆత్మాన మీక్షేత పరం ప్రపశ్యే
దిత్యాగమోక్తేః సులభో న భావః;
నాత్మైవ దృశ్యో యది కా కథేశే?
స్వయం తదన్నీభవనం తదీక్షా॥

22. దైవము బుద్ధికి వెలుఁగు నొసంగి, ఆ బుద్ధికి లోపల వెలుంగును. బుద్ధిని లోనఁ ద్రిప్పి దానియందుఁ జేర్చుటయే గాక దైవమును బుద్ధిచేత నెఱుంగు టెటులు? యోచింపుము. అనఁగా బుద్ధిని లోనఁజేర్చి చూడుము.

ద్వి॥ కను తన్నుఁ గనక తాఁ గనుట దైవమును
కనఁబడు మానసికమగు దర్శనమె;
తనుఁ జూచేవాఁడె దేవుని జూచినాఁడు
తనదు మూలమును దానను మూలము చెడి
కనువాఁడె; యా దైవమునకు సత్యంబు
గను దాను లేకుంటయును తథ్యము గద॥

ఉ॥ చూచెడు తన్నుఁ జూడక యుఁ జూచుట దైవముఁ దాను భ్రాంతిచేఁ
దోఁచెడునట్టి మానసిక దుర్బల దర్శన; మాత్మదర్శియై
చూచినవాఁడు దైవమును; కూడియు 'నే' నను సకాల భావమున్
జూచె స్వమూల; మాత్మ యెటు చొప్పను దైవము లేకపోయినన్॥

ద్వి॥ తనుఁ దాను గాంచుట తా నీశుఁ గనుట
యను శాస్త్రముల భావ మది యేమి యనిన,
తనుఁ దాను గనుటెట్లు తా నొక్కఁ డగుట?
తన దేవుఁ గనుటెట్లు? తా భోజ్యమగుటె॥

మ॥ తనుఁ దాఁ జూచుట తాను దైవమును సందర్శించుటం చాగమా
లను పల్మాటల యర్థమేమనినఁ, దన్నాలోకనం బెట్లుచే
యును దా? నొక్కఁడు గాన సాగదనుటే యుక్తం బనన్, దైవమున్
దన కంటన్ గనుగొంట యెట్లొదవెడిన్? దా నోగిరం బౌటయే॥

ద్వి॥ బుద్ధికి వెలుఁగిచ్చి బుద్ధిలో వెలుఁగు
సిద్ధమౌ దైవము, బుద్ధి లోఁ ద్రిప్పి
దేవునియందు బుద్ధిని జేర్పుము; మఱి
దేవు నెట్లెఱుఁగుట ధీచేఁ? దెలియుము.

శ్లో॥ ధియో ప్రకాశం పరమో వితీర్య
స్వయం ధియోఽన్తః ప్రవిభాతి గుప్తః
ధియం పరావర్త్య ధియోన్తరేఽత్ర
సంయోజనా న్నేశ్వర దృష్టి రన్యా॥

23. నే నని యీ దేహము పలుకదు. నిద్రయందుఁ గూడ నేను లేనని యెవ్వరును జెప్పుటలేదు. నే నొకటి పుట్టిన వెనుక నిఖిలమును బుట్టును. ఈ నేను ఎక్కడఁ బుట్టును అని సూక్ష్మ బుద్ధిచేత శోధింపుము.

శ్లో॥ నవక్తి దేహోఽహమితి; ప్రసుప్తౌ
న కోఽపి నాభూవ మితి ప్రవక్తి;
యత్రోదితే సర్వము దేతి; తస్య
ధియాఽహమః శోధయ జన్మదేశం॥

24. జడశరీరము "నేను" అనదు. సత్తైన చిత్తు జనించేదు. నడుమ (మధ్య) దేహపరిమాణముగ "నే" నొకటి పుట్టును. ఇదియె చిజ్జడగ్రంథి, బంధము, జీవుఁడు, సూక్ష్మ శరీరము, అహంకారము, సంసారము, మనస్సు మొదలగునవి యని తెలియుము.

శ్లో॥ దేహో నజానాతి; సతో నజన్మ;
దేహప్రమాణోఽన్య ఉదేతి మధ్యే;
అహంకృతి గ్రన్థి విబన్ధ సూక్ష్మ
శరీర చేతో భవ జీవ నామా॥

మ॥ తలఁపన్ దైవము బుద్ధికిచ్చి వెలుఁగున్, దా వెల్గెడిన్ బుద్ధిలో
పల; లోఁ ద్రిప్పియు బుద్ధి దైవమునఁ జేర్పన్ గాక, దైవమ్ము నె
ట్టు తెలుంగన్ దగు; బుద్ధిచేత నిది తొట్రుంబాటు లేకే మదిన్
దలపోయన్ దగు; నన్నుచో, మదిని లోనన్ జేర్చి చూడన్ దగున్॥

ద్వి॥ నే నని పలుక దీ పీనుఁగ తనువు;
నేను లేను నిదురలో నన రెవరు;
నేనొండు పుట్ట జనించు నన్ని; యెట
నేను పుట్టు నని సున్నితమతి నెంచు॥

తే॥గీ॥ ఈ శరీరంబు 'నే' నని యెప్పు డనదు;
నిద్రయందేని యెవరును 'నేను లేను'
అనరు, 'నే' నొండు పుట్టిన నవలఁ బుట్టు
నిఖిల; మెచ్చటఁ బుట్టు నీ 'నే' నటంచు
సూక్ష్మబుద్ధిచేఁ జేయుము శోధనంబు.

ద్వి॥ అనదు "నే" నని జడమైన దేహంబు;
జనియింప దెప్పుడు సచ్చిత్తు; మధ్యఁ
దను పరిమాణముగను బుట్టు "నేను"
గ నొకటి చిజ్జడగ్రంథి బంధంబు;
మన సహంతయు సూక్ష్మతనువు జీవుండు
ఘనతరసంసారమును నగు నదియె॥

మ॥ జడమైనట్టి శరీర "మే" ననదు తాఁ; సత్తైన చిత్తెప్పుడున్
బొడమన్ జాలదు; మధ్య "నే" నొకటిరూపున్ బొందు దేహాకృతిన్
బొడమిన్ దా నిది చిజ్జడంపు ముడియున్ బొల్పొందు బంధంబు జీ
వుఁడు సంసారము సూక్ష్మదేహము మనంబున్ దా నహంకారమున్॥

25. రూపమును బట్టుకొని పుట్టును, రూపమునుబట్టి నిలుచేను, రూపమునుబట్టి భుజించి వృద్ధిఁజెందును, రూపమును విడిచి రూపమును దాల్చును, వెదకఁగ వదలి పరుగెత్తును ఆ రూపములేని యహంకార పిశాచము.

శ్లో॥ రూపోద్భవో, రూపతతి ప్రతిష్ఠో,
రూపాశనో, ధూతగృహీత రూపః,
స్వయం విరూపః, స్వవిచారకాలే
ధావత్యహంకార పిశాచ ఏషః॥

26. అహంకారము కలదనిన అఖిలమును గలదు; అది లే దనిన అఖిలమును లేదు. కనుక అహమే యఖిలము నగును. కావున ఇది యెది యని వెదకుటయే సకలమును వదలుట అని తెలియుము.

శ్లో॥ భావేఽహమః సర్వమిదం విభాతి;
లయేఽహమో నైవ విభాతి కించిత్;
తస్మా దహంరూప మిదం సమస్తం
తన్మార్గణం సర్వజయాయ మార్గః॥

27. "నేను" పుట్టకయున్న స్థితియే మనము అదిగ నున్న స్థితి. "నేను" పుట్టుచోటును వెదకి చేరక "నేను" పుట్టని తన నాశము నందుట యెటులు? దానిని బొందక తా నది యగు తన స్థితియందు నిలకడఁ జెందుట యెటులు? చెప్పుము.

ద్వి॥ రూపుఁబట్టి జనించె, రూపున నిలుచె,
రూపుఁబట్టి తిని పెరుఁగు, రూపు విడిచి
పట్టు రూపు, వెదకఁ బరుఁగిడి తొలఁగు
నట్టి యరూప మహం పిశాచంబు॥

తే॥ గీ॥ రూపమునుబట్టి పుట్టును, రూపుఁబట్టి
నిలుచె, రూపునుబట్టి తిని యభివృద్ధిఁ
జెందు, నా రూపముఁ ద్రోసి చిత్రముగను
రూపుఁ దాల్చును, వెదకఁగా రూపులేని
యీ యహం పిశాచం బది మాయమగును॥

ద్వి॥ అహము కలదనిన నఖిలము గలదు ;
అహము లేదన్న లే దఖిలము ; గాన
అఖిల మహ ; మది యేదని వెదకుటయె
అఖిలమును వదలుటగునని యెఱుఁగు॥

తే॥ గీ॥ అహము కలదన్నఁ గలద యీ యఖిల ; మహము
లేదనిన నిక్క మఖిలంబు లేద ; కాన
నహమె యఖిలంబు ; నిది యెది యనుచు వెదకి
చూచుటయె వీడు టఖిలమ్ము ను ; మ్మెఱుఁగుము॥

ద్వి॥ నేను పుట్టని యా యునికియే మన మది
గా నున్నది యగును ; నే నుదయించు
స్థానమును వెదకి దాని నందకయె
నేను పుట్టని యహం తా నాశ మెటులు
పొందును? దానిని బొందక యెటులు
అందును తా నది యగు స్వస్థితియును?॥

శ్లో॥ సత్యాస్థితి ర్నాహముదేతియత్ర
తచ్చోదయస్థానగవేషణేన
వినా న నశ్యే; ద్యది తన్న నశ్యేత్,
స్వాత్మైక్య రూపా కథమస్తునిష్ఠా ?॥

28. ఒక మనుజుఁడు నీటిలోఁ బడిన వస్తువును గొను టకై నీట మునుఁగు తెఱఁగున, "నేను" బుట్టు చోటిని తీక్ష్ణ మైన బుద్ధిచేత వాక్ప్రాణబంధనముతో లోన మునిఁగి యెఱుఁగ వలయును.

శ్లో॥ కూపే యథాగాధజలే తథాన్త
ర్నిమజ్జ్య బుద్ధ్యాశితయా నితాన్తం,
ప్రాణంచ వాచం చ నియమ్య చిన్వన్
విన్దే న్నిజాహంకృతి మూలరూపం॥

29. "నేను" అని నోటితోఁ బలుకక లోన మునుఁగు మనస్సువలన "నేను" అని యెచ్చట వెలుఁగునని వెదకుటయే జ్ఞానవిచార మగునుగాని, "ఇది నేను గాదు, అది నేను అగు దును" అని తలంచుట సహాయమేగాక అదియే విచార మగునా ?

శ్లో॥ మౌనేన మజ్జ న్మనసా స్వమూల
చర్చైవ సత్యాత్మవిచారణంస్యాత్ ;
"ఏషోఽహ మేత న్నమమ స్వరూపం"
ఇతిప్రమాసత్య విచారణాఙ్గం॥

ఉ॥ "ఏ" నిది పుట్టుచున్న స్థితియే మన మద్దిగ నున్న తత్పదం;
"బే" నుదయించు చోటరయ, "శే" నభవంబగు చిత్తనాశనుం
దానెటు పొందుఁ? బొందకయె తా నదియౌ తన సత్పదస్థునం
దా నచలైకనిష్ఠతను దాల్చుట యెట్టులుగల్గుఁ? జెప్పుమా॥

ద్వి॥ మనుజుఁడు జలవినిర్మగ్న వస్తువును
గొనుటకై మునుఁగు చొప్పునఁ, దీక్ష్ణబుద్ధిఁ
గొని, వాక్కుఁ బ్రాణము నణఁచి, లో మునిఁగి
కనవలయును "నేను" జనియించు చోటు॥

ఆ॥ వె॥ నీటఁబడిన వస్తునిచయమ్ముఁ గనుఁగొన
మునుఁగునట్లు, లోన మునిఁగి, తీక్ష్ణ
బుద్ధిచేతఁ బ్రాణమును వాక్కు నరికట్టి,
"యేను" పుట్టుచోటు నెఱుఁగవలయు॥

ద్వి॥ "ఏ"నని నోటితో నేమి నుడువక
లోన మునుఁగు మదిచే నెట వెలుఁగు
"నే"నని వెదకుటే జ్ఞానవిచార
మౌను, గాని, "యిది నేఁ గా," "నది నేను
అగుదు" ననుటయు సహాయమే గాక,
అగునె విచార మయ్యదియె స్వయముగ?॥

తే॥ గీ॥ ఉరక "నే"నని నోటితో నుచ్చరింప
కొనర లోన మునింగెడు మనసుచేత
"నే"ననున దెచ్చట వెలుంగునో నెఱుకుటె
జ్ఞానసువిచార; "యిది నేను," "కాన దే" న
టనుట సాయంబగు; విచార మదియె యగునె?

30. "నే" నెవ్వఁడని మనస్సులోపల వెదకుచో హృదయమునఁ జేరినప్పుడు నే ననువాఁడు తలక్రిందఁబడిపోయి, తోడనే "నేను" "నేను" అనుచుఁ దానుఁగ నొక వస్తువు తోఁచును. తోఁచినను దాని యర్థము అహంకారముకాదు. పరిపూర్ణ వస్తువే దానియొక్కయర్థము.

శ్లో॥ గవేషణాత్ప్రాప్య హృదంతరంతత్
పతేదహన్తా పరిభుగ్నశీర్షా;
అథాఽహ మన్యత్స్ఫురతి ప్రకృష్టం;
నాఽహంకృతి స్తత్పరమేవపూర్ణం ॥

31. తన్ను మ్రింగి యుప్పొంగిన తన్మయానందునికిఁ జేయవలసిన పని యేమి కలదు? వాఁడు తనకన్న నన్యమేమియు నెఱుఁగనివాఁడు. వానిస్థితి యిది యని మనము తలంచుట యెట్లు?

శ్లో॥ అహంకృతిం యో లసతిగ్రసిత్వా
కిం తస్యకార్యం పరిశిష్ట మస్తి?
కించి ద్విజానాతి సనాత్మనోఽన్యత్;
తస్యస్థితిం భావయితుం క్షమః కః? ॥

32. "అది నీవు" అని వేదము లుద్ఘోషించుచుండఁ దనను దా నెది యని తెలిసికొని నిలువక, "అది నేను"- "ఇది కాదు" అని తలంచుట మనోబలము లేనందువలననే; ఎప్పుడును అది తానుగనే వెలుఁగుచున్నదిగదా.

ద్వి॥ "నే" నెవఁడని మదిలోన వెదకుచో
ఆనహృదయము, నే ననువానిశిరము
తునుఁగ, "నే" "నే" నని తోచెను దాను
గ నొకటి; యహ మిది కాదు, పూర్ణంబె॥

శా॥ ఏ నెవ్వండ నటంచు మానసములో నెంతేని శోధించుచున్
దా నే మూలముగా వెలుంగు హృదయాంతర్ధామముం జేరఁగా,
'నే' నంతన్ దలక్రిందుగాఁబడి యటన్ 'నేన్' 'నే' నటంచొక్కఁడై
తా నై తోఁచును; బూర్ణవస్తువదియౌఁ; దాఁ గా దహంకారమున్॥

ద్వి॥ తను ద్రుంగి యుప్పొంగు తన్మయానంద
ముని చేయవలసిన పని యేమి గలదు?
ఎదియును దనకన్న నితరమరయఁడు;
ఇదియని యతనిస్థితిఁ దలఁపఁ గలమె?॥

ఆ॥ వె॥ తన్ను ద్రుంగి పొంగు తన్మయానందుండు
చేయఁదగిన దేమి సేఁత కలదు?
అన్య మేమి యెఱుఁగఁ డవ్వాఁడు తనకన్న;
వానిస్థితి యి దనఁగవచ్చు నెట్లు॥

ద్వి॥ అది నీ వని నుడువ నన్ని వేదములు,
నెది తా ననుచుఁ దన్ను నెఱిఁగి నిలువక,
"నే నది" "కా దిది నే" నని తలఁచే
టాను మనమున దార్ఢ్యము లేమివలన;
ఎల్ల వేళల నదియే తానుగా నె
యుల్ల ముజ్జ్వలియించుచున్నదిగాదె॥

శ్లో॥ అహం స్ఫుటం "తత్త్వమసీ" తివేద;
స్తథాప్యసం ప్రాప్య పరాత్మనిష్ఠాం
భూయోవిచారో మతిదుర్బలత్వం ;
తత్సర్వదా స్వాత్మతయాహి భాతి ॥

33. "నన్ను నే నెఱుఁగను" "నన్ను నే నెఱుఁగుదును" అనుట హాస్యాస్పదముగ నున్నది. ఏల? తన్నుఁ దనకు విషయము గావింపఁ దాను రెం డగునా? తాను ఏకమగుట అందఱికిని అనుభవసిద్ధము.

శ్లో॥ నవేద్మ్యహం మా ముత వేద్మ్యహం మా
మితి ప్రవాదో మనుజస్య హాస్యః
దృగ్దృశ్యభేదా త్కిమయంద్విధాత్మా ?
స్వాత్మైక్యతాయాం హి ధియాం నభేదాః ॥

34. ఎప్పుడును ఎవ్వరికిని స్వభావమైయుండు వస్తువును స్వస్థానమగు హృదయమం దెఱింగి ఆస్థితియందు నిలుకడఁ జెందక, ఉన్నది, లేదు, రూపము, అరూపము, ఏకము, ద్వయము, రెండును గాదు, అని జగడము వేయుటయే (వాదించుటయే) మాయాదోషము (జ్ఞానహీనత).

శ్లో॥ హృత్ప్రాప్య సద్ధామ నిజస్వరూపే
స్వభావసిద్ధేఽనుపలభ్య నిష్ఠాం,
మాయావిలాసః సదసత్సరూప
విరూపనానైకముఖప్రవాదాః ॥

తే॥ గీ॥ "అదియె నీ" వని వేదంబు లఱచుచుండఁ,
దా నదా యెఱింగి నిల్వక, "నే న దాముఁ"
"గా నిది" యటంచుఁ దలంచుట మానసమున
బలములేమిఁ; దానుగ నెప్డు వెలుఁగదె యది ? ॥

ద్వి॥ "నను నే నెఱుఁగ," "నేను నన్ను నెఱుఁగుదు"
నను రెండు నున్నవి హాస్యాస్పదముగ;
తను విషయ మొనర్పఁ దాను రెం డగునె ?
తన యేకత యగు నందఱి యనుభూతి ॥

ఆ॥ వె॥ "నన్ను నే నెఱుఁగను" "నన్ను నే నెఱుఁగుదు"
ననుట హాస్యవిషయమగును ; దాను
తనవిషయమగుటకుఁ దాను రెండౌనె ? తా
నొక్కఁ డనుట యందఱొప్పినదియె ॥

ద్వి॥ ఏవారి కెపుడు స్వభావమైయున్న
యావస్తు వున్న దా వగు స్ఫూర్తి నెఱిఁగి
చెదరని స్థిరత నాస్థితిని నిలువక,
'అదియున్న'-'దదిలేని', 'దదిరూప'—'మరూప
మగు,' 'నొండు'-'రెండు' 'కాదదిరెండు,' ననియుఁ
దగవు లాడుట యవిద్యాదోషమగును ॥

చ॥ ఎవనికి నేన్ స్వభావమయి యొప్పుచు నుండెడు సత్యవస్తువున్
దివుటను స్వస్థలంబయిన దివ్యహృదంతరమం దెఱింగి యా
ప్రవిమలసుస్థితిన్ గొనక,'భావ'-'మభావ,' 'మనేక'-'మేకమౌఁ'
'గవయగుఁ'-'గా,' 'దరూపియగుఁ'-'గా', దని పోరుట మాయదోష
మే ॥

35. సిద్ధమైయుండు వస్తువును ఎఱిఁగియుండుటయే సిద్ధి. ఇతర సిద్ధులన్నియు స్వప్నసిద్ధ సిద్ధులే. నిద్రవోయి మేలుకొనిన వెనుక అవి సత్యమగునా? సత్యవస్తునిష్ఠులై మాయవీడినవారు వానియందు భ్రమనొందఁగలరా? తెలియుము.

శ్లో॥ సిద్ధస్య విత్తిః సతఏవసిద్ధిః;
స్వప్నోపమానాః ఖలు సిద్ధయోఽన్యాః;
స్వప్నః ప్రబుద్ధస్య కథంను సత్యః?
సతిస్థితః కింపునరేతి మాయాం? ॥

36. మనము శరీరము అను తలంపు కలిగిన యెడలనే మనము ఇది కాము, మనము అది (అనఁగా స్వరూపము) అని తలంచేట మన మదిగా నిలుచేటకు మంచి సహాయము: కాని యెప్పుడును మన మది యని యెంచేట యెందుకు? నేను మనుష్యుఁడ నని తలంచేవలయునా? ఎప్పుడును మన మదిగానే యున్నాము గదా.

శ్లో॥ సోఽహం విచారోవపురాత్మభావే
సాహాయ్యకారీ పరమార్గణస్య;
స్వాత్మైక్యసిద్ధౌ స పునర్నిరర్థో;
యథానరత్వ ప్రమితిర్నరస్య ॥

37. సాధనయందు ద్వైతమే, సాధ్యమందే అద్వైతము అను వారల వాదమును వాస్తవముగాదు. ఆదరముతోఁ దాను పదియవవానిని వెదకు కాలమందును,

ద్వి॥ సిద్ధవస్తువుఁ దెలిసి యటుండె సిద్ధి;
సిద్ధులన్నియు స్వప్నసిద్ధసిద్ధులగు;
నిద్రవిడిచి మేల్కనిన నవినిజమె?
భద్రముగా సత్యవస్తువునందు
నిలకడఁగని మాయ తొలఁగిన వారు
చలియింప రిఁక నాస్వప్నభ్రాంతికొఱకు ॥

చ॥ నిరతము సిద్ధవస్తువది నేననినెమ్మి యటుండు టేదియో
స్థిర మది సిద్ధి; యన్యములు సిద్ధులు స్వాప్నికసిద్ధసిద్ధులే;
అరిగియు నిద్ర మేల్కొనఁగ నయ్యవి నిల్చునె? సత్యనిష్ఠులై
పరఁగుచు మాయవీడ్కొనినవారల కందున భ్రాంతి యుండునే? ॥

ద్వి॥ తను విడె మన మను తలఁపు గలిగిన,
మన మా స్వరూపము, మన మిది కాము
అని తలంచుట మన మదిగ నిలువఁగ
మనకు సహాయమే; మన మది యనుచు
నెంచుటె యెప్పుడు నేల? యేను నరుఁడని
యెంచవలెనె? మన మెపు డది గామె? ॥

చ॥ మనము శరీరమన్ తలఁపు మానసమందునఁ గల్గినప్పుడే
మన మిది గా, ము దాదు మను మానసవృత్తి ఘటిల్లు టయ్యెడిన్
మన మది గాఁగ నుండుటకు మంచిసహాయము; కాని నే నదం
చనవలెనే సదా? నరుఁడనన్ వలెనే? మన మెప్పుడేగదా ॥

ద్వి॥ సాధకమున రెండు సాధ్యమం దొకటి
బోధించె వాదము పొల్లై; దాఁ బ్రేమ

తనను దాను పొందిన కాలమందును తాను పదియవవాఁడే గాక మఱి యెవఁడు?

శ్లో॥ ద్వైతం విచారే పరమార్థబోధే
త్వద్వైతమి త్యేష న సాధువాదః
గవేషణాత్ప్రాగ్దశమే వినష్టే
పశ్చాచ్ఛలబ్ధే దశమత్వమేకం ॥

38. మనము కర్మకర్తల మనిన కర్మఫల భోక్తలమును కాఁగలము. కర్త యెవ్వఁ డని యడిగి తన్నెఱుఁగఁగా, కర్తృత్వముపోయి కర్మలు మూఁడును వీడును. ఇదియె నిత్యముక్తిపదము.

శ్లో॥ కరోమి కర్మేతి నరో విజానన్
బాధ్యోభవే త్కర్మఫలంచ భోక్తుం
విచారధూతా హ్యదికర్తృతా చేత్
కర్మత్రయం నశ్యతి, సైవముక్తిః ॥

39. "బద్ధుఁడు నేను" అనువఱకే బంధముక్తి చింతలుండును. బద్ధుఁడెవఁడని తన్నుఁ దాఁజూడఁగ, సిద్ధమై నిత్యముక్తుఁడైన తా నుండి బంధచింత యంతమొందుననిన ముక్తిచింత ముందుకు నిలువఁగలదా?

శ్లో॥ బద్ధత్వభావే సతిమోక్షచిన్తా;
బన్ధస్తు కస్యేతి విచారణేన

మున వెదకెడు వేళఁ, దనుఁగన్న వేళఁ,
దన దశమత్వము తనకు సిద్ధంబె ॥

ఉ॥ సాధనమందు ద్వైతమగు సాధ్యమునం దగు నద్వితీయ, మన్
వాదుల వాదమెన్నడు నవాస్తవ: మద్ది కుతర్క రీతి; యు
త్పాదకబుద్ధిఁ దా దశము నారయు వేళను, దన్నుఁ దాను బల్
సోదన సేసి పొందు నెడ సూత్మ్యము గా, దశ మందు తానెగా ॥

ద్వి॥ మనము కర్తలమన మనము భోక్తలము;
కనుక కర్తయు నెవ్వఁ డని చూడఁ దన్ను,
వీడె కర్తృత్వము, వీడుఁ గర్మములు
మూఁడును; నిత్యవిముక్తిపద మిది ॥

తే-గీ॥ మనము కర్మకుఁ గర్తల మగుదు మనినఁ,
గర్మఫల భోక్తలమును గాఁగలము; కర్త
యెవ్వఁ డను ప్రశ్నచేతఁ దన్నెఱిఁగె నేని,
కర్తృత నశించుఁ; మూఁడగు కర్మములును
వీడు; నిత్యముక్తిపదము విజ్ఞుల కిది ॥

ద్వి॥ బంధము నా కను పర్యంత ముండు
బంధముక్తులఁ గూర్చి పలుచింతలవియు;
బంద మేరికని తాఁ బరికింపఁ దన్ను,
బందమందని సదానందుఁడై యుండ
బందంపుఁ దలఁ పంతమందు నసంగ,
ముందుకు నిలుచునె ముక్తి తలంపు? ॥

ఉ॥ బద్ధుఁడు నేన యన్ జనుక బంధవిముక్తుల చింతయుండెడిన్;
బద్ధుఁ డెవం డటంచును స్వభావమునుం గొడగాంచె నేని, తా ।

సిద్ధేస్స్వయం స్వాత్మని నిత్యముక్తే,
క్వబన్ధచిన్తా, క్వచమోక్షచిన్తా ? ॥

40. రూపము, అరూపము, రూపారూపము అని మూఁడు విధములుగ ముక్తియుండును అనిసఁ జెప్పెదను. రూపమును, అరూపమును, రూపారూపమును గుఱించి తలంచుచున్న యహంకారరూపము నశించుటయే ముక్తి యని యెఱుంగుము.

శ్లో॥ రూపి ణ్యరూపి ణ్యుభయాత్మికాచ
ముక్తి స్త్రిరూపేతి విదో వదన్తి
ఇదం త్రయం యా వివిన క్త్యహంధీ
స్తస్యాః ప్రణాశః పరమార్థ ముక్తిః॥

సిద్ధుఁడు నిత్యముక్తుఁడనుచింతనఁ జేయుటను, నాస్తి యనుచుఁ
బద్ధత చింతనం బనఁగఁ, బాయక నిల్చిన ముక్తిచింతయున్ ॥

ద్వి॥ రూప మరూప మరూపారూపము లై
రూప మనిన ముక్తి, రూపారూప మ్మ
రూపారూపము నెంచి రూపాకార
రూపము పోలియుంట రూపముక్తి యగు ॥

ద్వి॥ సద్వస్తువగు సుఖస్వానుభవమును
సద్విద్య యొసఁగును స్వాశ్రితులకును
జయతు సద్వస్తువు, జయతు సద్విద్య
జయతు సద్విభుఁడు సన్మయ సదాకృతియు ॥

కం॥ రూప మరూపము రూపా
రూపములని ముక్తి మూఁడు రూపము లనురే?
ఈపగిదిఁ దలఁచి సదా మను
రూపము పోలియుటయె ముక్తి; రూఢిగ గనుమా ॥

అనుబంధము

స్వవచనములను ఇతర భాషావచనములను జేర్చి శ్రీరమణులు అనుబంధముగ నొసంగిన యీ "సూక్తిసుధ"ను బఠించి భావము నెఱింగి యాచరించెడి సాధువులు శ్రేయస్సును బొందఁగలరు.

శ్లో॥ ఆప్తోక్తై రనువాదైశ్చ స్వవాక్యైశ్చ సుశోభితః
గ్రన్థః సూక్తిసుధాభిఖ్యో రమణేనానుబధ్యతే॥

మంగళము

ఈ సర్వము దేనియందున్నదో, దేనిదో, దేనినుండి కలిగినదో, దేనికొఱకో, దేనివలననో, ఏదియో ఆ సద్వస్తువును భజింతము గాక!

శ్లో॥ యస్మిన్ సర్వం, యస్యసర్వం,
యతస్సర్వం, యస్మా ఇదం,
యేనసర్వం, యద్ధిసర్వం,
తత్సత్యం సముపాస్మహే.॥

సూక్తి సుధ

ద్వి॥ ఆప్తోక్తులను దన యనువాదములను
దన సూక్తిసమితితోఁ దనరారఁ గూర్చి
సూక్తిసుధాభిఖ్య సుందర గ్రంథ
మనుబంధముగఁ జేర్చె నారసుణార్షి.॥

తే।గీ॥ ప్రోక్తు లాప్తోక్తులను గూర్చి సూక్తిసుధను
భాష రసుణార్షి యీయనుబంధముగను,
వీనిఁ బఠియించి భావంబు విశదరీతి
నెఱుఁగు సాధులు శ్రేయమ్ముఁ బొరయువారు.॥

మంగళము

ద్వి॥ దేనినుండి కలుగు, దేనియం దుండు,
దేని దీసర్వమ్ము, దేనికై వెలయు,
నే దేనివలననో, యేదిరా, యదియె
సద్వస్తువగు దాని స్మరణసేసెదము.

మత్తకోకిల॥ దేనియం దిది లోకజాలము తేజరిల్లుచు నున్నదో
దేనిదో మఱి లోకమంతయు దేనినుండి జనించెనో,
దేనివల్లనొ సృష్టియంతయు, దేనికో, యది యేదియో,
దానిఁ గొల్తుము సత్స్వరూపముఁ దథ్యవస్తువుఁ బూర్ణముఁ॥

1. సత్సంగమువలన బాహ్యసంగమును అంతరసంగమును దొలంగి, నిశ్చలతత్త్వము నెఱింగి జీవన్ముక్తులు కాఁగలరు. కావున సత్సంగముఁ జెందుము.

శ్లో॥ సత్సఙ్గత్వే నిస్సఙ్గత్వం, నిస్సఙ్గత్వే నిర్మోహత్వం,
నిర్మోహత్వే నిశ్చలతత్త్వం, నిశ్చలతత్త్వే జీవన్ముక్తిః॥

2. సాధుసంగముచే హృదయమునఁ గలుగు స్పష్టమైన విచారముచేతఁ బొందఁబడు పరమపదము గురుశాస్త్రార్థపుణ్యములచేఁ బొందఁబడదు.

శ్లో॥ న తద్గురోః న శాస్త్రార్థా న్న పుణ్యా త్ప్రాప్యతే పదం
యత్సాధుసఙ్గాభ్యుదితా ద్విచారవిశదాద్ధృదః ॥

3. సాధుసంగము కలిగిన నియమము లన్నియు నక్కఱలేదు. మందానిలము వీవఁగ విసనకఱ్ఱవలనఁ బని యేమి కలదు ?

శ్లో॥ సజ్జనసఙ్గే సంప్రాప్తే సమస్తనియమై రలం ;
తాలవృన్తేన కిం కార్యం, లబ్ధే మలయమారుతే?॥

ద్వి॥ సత్సంగమున బాహ్యసంగ మాంతరము
సంగమువీడి నిశ్చలతత్త్వమొసంగి
భవ్యజీవన్ముక్తిఁ బడయంగ నగును
కాన సత్సంగముఁ గాంచుమీ, మోహనయ.॥

ఆ॥వె॥ సాధుసంగమమున సకలసంగములు
తొలఁగి, నిశ్చలంబు తోఁచుఁ దత్త్వ;
మంతటను లభించు నల్ల జీవన్ముక్తి;
కాన సాధుసంగ మూను, వరయ్య.॥

ద్వి॥ సాధుసంగముచేత స్వాంతాన నొదవు
స్పష్టవిచారమే పరమపదమ్ము
సమకూర్చునో, గురుశాస్త్రార్థపుణ్య
చయముచే నయ్యది సమకూడ, దయ్య.॥

తే॥గీ॥ సాధుసంగతిఁ హృదయాన సంభవమగు
స్పష్టమౌ విచారంబుచేఁ బడయఁగలుగు
నా పరమపదము గురుశాస్త్రార్థపుణ్య
సంచయమ్ములచేఁగూడ సాధ్యపడదు.॥

ద్వి॥ కలుగునే సాధుసంగమ్మింక మనకు
నఖిలనియమములు నక్కఱలేదు;
అవనిపై మలయమందానిలుం డొలయ,
నవనికినేల దాలవృంతం బదేల?॥

ఆ॥వె॥ సాధుసంగమంబు సంభవించెనయేని,
వలవ దఖిలనియమవర్తనంబు;
మలయమారుతంబు మలయుచో నుండంగఁ,
గార్యమేమి విసనకఱ్ఱవలన?॥

4. తాపము చంద్రునివలనను, దైన్యము కల్ప వృక్షముచేతను, పాపము గంగవలనను బోవును. సజ్జనసేవ చేత ఈమూఁడును వీడిపోవును.

శ్లో॥ గంగా పాపం, శశీ తాపం, దైన్యం కల్పతరుస్తథా,
పాపం తాపంచ దైన్యంచ, హన్తి సజ్జనదర్శనం.॥

5. జలమయతీర్థములును మృణ్మయశిలామయ (మంటి రాతి) దేవతలును కాలాంతరమునఁ బావనము గావింపఁ గలవు. సాధువులన్ననో దర్శనమాత్రమునఁ బునీతులఁ జేయుదురు.

శ్లో॥ నహ్యమ్మయాని తీర్థాని, నదేవామృచ్ఛిలామయాః
తే పునన్త్యురుకాలేన, దర్శనాదేవ సాధవః॥

6. దేవుఁ డెవ్వఁడు? మనస్సును ఎఱుఁగువాఁడు. నామనస్సు నావలననే కనఁబడుచున్నది. కనుక నీవే దేవుఁడవు. "ఏకోదేవః" అను శ్రుతి దీనికిఁ బ్రమాణము.

శ్లో॥ కోదేవో? యోమనోవేత్తి; మనోసేదృశ్యతేమయా,
తస్మాత్త్వమేవదేవోఽసి; "ఏకోదేవ"ఇతి శ్రుతేః॥

ద్వి॥ పాపము నణగును గంగానదిచేత ;
దైన్యము కల్పకతరుసన్నిధిం బోవును ;
నశియించును తాపము చంద్రుని దీవికడను ,
సజ్జనసేవచే నణఁగు నీ మూఁడును.॥

కం॥ పాపమును గంగయును, నం
తాపము శీతాంశుఁడును, దీనతను కల్పకముం
బాపును ; సాధుల దర్శన
మాత్రమ్మె మూఁడింటి నొకట నణఁపంగలుగుం.॥

ద్వి॥ ఇలఁ దీర్థస్వరూపమౌ దేవతాళి
కాలాంతరంబునఁ గావించు శుద్ధి;
సాధువులన్న దర్శనమాత్ర మనలఁ
బావనుల నొనర్చువార, లోనర్ప ॥

ఆ॥వె॥ జలమయమ్ములు తీర్థములు శిలామయ
దేవతలును చేయుఁ బావనంబు
కాలమరుగఁ; గాని కనఁగానె చేతురు
పావనంబు సాధువర్యు లవని ॥

ద్వి॥ ఎవఁడు దేవుఁడు? మనస్సెఱుఁగునవ్వాఁడు ;
నామనస్సెగడు నావల్లఁ; గాన
దేవుఁ డటంచేన నీవె కా; దీని
శ్రుతియు "ఏకో దేవ" సూక్తిచే నుడువు ॥

తే॥గీ॥ దేవుఁ డెవ్వఁడు? మనమును దెలియువాఁడు ;
నామనమ్మును గనను నావలననె ;
కనుక నీవె దేవుండ ; "వొక్కండు దేవుఁ"
డనెడుశ్రుతి దీనికిఁ బ్రమాణ మగునుగాదె ॥

7. నీకు వెలుఁగు ఏది? నాకు పగటియందు సూర్యుఁడును రాత్రియందు చంద్రదీపాదికములును వెలుఁగై యున్నవి. ఆవెలుఁగును వెలిఁగించే వెలుఁగేది? కన్ను. కంటి నేది వెలిఁగించేను? బుద్ధి. బుద్ధిని వెలిఁగించేనది ఏది? నేను. కనుక నీవే మేలైన వెలుఁగు. అది 'నేనే.'

శ్లో॥ కింజ్యోతి స్తవ? భానుమానహని మే, రాత్రౌ ప్రదీపాదికం
స్యా; దేవం రవిదీపదర్శన విధౌ కింజ్యోతి రాఖ్యాహి మే?
చక్షుః; స్తస్యనిమీలనాదిసమయే కిం? ధీః; ర్ధియోదర్శనే
కిం?తత్రాహం;మతోభవాన్పరమకంజ్యోతి; స్తదస్మిప్రభో॥

8. హృదయగుహామధ్యమందు ఏకమైన బ్రహ్మము మాత్రమే "నేను నేను" అని యాత్మరూపమున భాసిల్లుచున్నది. తననుఁ దా వెదకి మునుఁగు మనస్సుచేతనో, ప్రాణరోధమువలన మునుఁగు మనస్సుచేతనో, హృదయము నంది ఆత్మనిష్ఠుఁడవుగమ్ము.

శ్లో॥ హృదయకుహరమధ్యే కేవలం బ్రహ్మమాత్రం
హ్యహమహమితి సాక్షాదాత్మరూపేణభాతి;
హృది విశమనసా స్వం చిన్వతామజ్జతావా
పవనచలనరోధా దాత్మనిష్ఠోభవ త్వం॥

9. హృదయకమలమున నిర్మలమై నిశ్చలమై "నేను" అను నే జ్ఞానముకలదో, అహంకారమును బోఁగొట్టుటచేత అదియే ముక్తి నొసఁగును.

ద్వి॥ వెలుఁగే దేది? పగలింట వెలుఁగు భాస్కరుఁడు;
రజని నింగనుఁడు దీపరాజము వెలుఁగు;
ఆ వెల్గు వెల్గో? నా యక్షి, యక్షికినో?
బుద్ధి వెలుంగగను; బుద్ధికి వెలుఁగో?
నే; నిట్లు వివరింప నీవే గదయ్య
మెట్టైన వెలుఁ; గది యూలించు "నేను."

చ॥ వెలుఁగొసఁగె నీకు? నా కినుఁడు వెల్గుపగల్, నిశిఁ జంద్రదీపముల్;
వెలుఁగును వెల్గఁ జేయుఁ గల వెల్గది? కన్నగు; దాని కేదియో
వెలుఁ? గది బుద్ధి; బుద్ధికిని వెల్గది? నేను; వెలుంగ నద్ది నీ
వలెనను, నీవె మేలగున భాసము సేకు గురుఁ; డద్ది 'నేనె'గా ॥

ద్వి॥ హృద్గుహామధ్యమం దేకమై బ్రహ్మ
"యహమహ" మని వెల్గు నాత్మరూపమున;
తనుఁ దాను వెదకఁగా మునుఁగు మానసము;
ప్రాణనిరోధమునను నట్టులే మునుఁగు;
రెంటిలో నొకదారి హృదయమునంది
యాత్మనిష్ఠుఁడ వగుమయ్య, నిశ్చలత. ॥

మాలిని॥ హృదిగుహానడుమన్ దా నేక మా బ్రహ్మమాత్రం
బగుచు నహమహమ్మం చాత్మగాఁ దాన వెల్గున్;
హృదిఁ జొరు మదిచేఁ దన్వేషించి లో మున్గియో, తే
నదిమి మునుఁగు శ్వాసన్ స్వాత్మనిష్ఠుండు గమ్మా ॥

ద్వి॥ నిశ్చలంబయి నిత్యనిర్మలంబగుచు
హృదయకమలమందు నే "యహం" జ్ఞాన
మమరు నహాంకృతి హతమార్చు కతన
ఆజ్ఞాన మొసఁగెడు నదియ మోక్షమ్ము ॥

శ్లో॥ హృత్సరోజే హ్యహం రూపా
యాచితిర్నిర్మలాఽచలా
అహంకారపరిత్యాగా
త్సాచితిర్మోక్షదాయినీ ॥

10. దేహము ఘటమువలె జడము. దీనికి నే నను తలంపు లేనందునను దేహములేని అనఁగా దేహమును గూర్చిన యెఱుకలేని నిద్రయందుఁగూడ దినము మన ముండుటచేతను దేహము నేను గాడు. 'నేను' ఎవ్వఁడు? ఎక్కడ నున్నవాఁడు? అని సూక్ష్మబుద్ధిచేత వెదకి చూచి, తనయందు నిలుకడఁజెందినవారల హృదయాంతరంగమందు పరిపూర్ణుఁడైన యరుణాచలశివుఁడు " అహం "స్ఫురణ రూపుఁడై స్వయముగ ప్రకాశించుచున్నాఁడు.

శ్లో॥ దేహం మృన్మయవజ్జడాత్మక,
మహంబుద్ధిర్నతస్యా, స్యతో
నాహంత, త్తదపేతసుప్తిసమయే
సిద్ధాత్మ సద్భావతః
కోఽహంభావయుతః కుతో వరధియా
దృష్ట్వాత్మనిష్ఠాత్మనాం
సోఽహంస్ఫూర్తితయాఽరుణాచలశివః
పూర్ణోవిభాతిస్స్వయం ॥

11. తానుపుట్టుచోటెదియని యెంచి తనమూలమా

క॥ అమలమ్మచల మహం రూ
పమునై హృదయకమలమున భాసిలు నేజ్ఞా
న మహాంతక విడువఁగ నా
యమలాహంజ్ఞాన మిచ్చు నరయఁగ ముక్తిన్

ద్వి॥ కన నీ శరీరము ఘటరీతి జడము;
'నే' ననుతలంపు దానికి లేదు;
తనువెలుంగని నిద్ర మనయున్కి నిజము;
కాన నీదేహము నేను గా, దయ్య;
ఎచ్చోటివాఁడ నే నెవఁడనం చెరసి,
యతిసూక్ష్మబుద్ధిచే నాత్మస్థుఁడైన,
రాణఁ దద్ధృదయాంతరంగంబునందు
నరుణాద్రిశివుఁ "డహంస్ఫురణ" రూపమునఁ
బరిపూర్ణుఁడై స్వయంప్రభత రాజిల్లు॥

శా॥ దేహంబో ఘటరీతిగా జడ, మహం
ధీ దీన లేకుండుటన్
సాహం బయ్యది లేని నిద్ర మన మే
నా డుండ సిద్ధాత్మగా;
కోఽహం బెందని సూక్ష్మబుద్ధిఁ దనుఁ ద
న్నాత్మ నిష్ఠాత్ములన్
సోఽహంస్ఫూర్తి వెలుంగుఁ బూర్ణముగఁ దా
శోణాద్రిరూపేశుఁ డే॥

ద్వి॥ తనపుట్టు వెచ్చోటేది ? యని యెంచి యాత్మ
మూలమౌ నా బ్రహ్మమునఁ బుట్టి నతఁడె

బ్రహ్మమందుఁ బుట్టువాఁడే పుట్టినాఁడు; దినము పుట్టువాఁడు. ఎల్లప్పుడు నవీనుఁ డా మునీంద్రుఁడు.

శ్లో॥ లేభేజనింయశివరమే స్వమూలే
విచార్యకస్మాదహ మిత్యుదారధీ
సఏవజాతః, సచనిత్యజాతో,
నవోనవో౽యం సతతం మునీన్ద్రః॥

12. నింద్యమైన దేహమే నేను అనుభావమును బాఁపుము. సంతతానందమైన నిన్ను నీ వెఱుంగుము. దేహపోషణబుద్ధితోఁ దన్నెఱుంగఁ దలంచువాఁడు మొసలిని కలప (దూలము)గాఁ బట్టుకొని నదిని దాఁటఁబోవు వాఁడగును.

శ్లో॥ అసన్నిష్ఠ మిదం దేహ మహంభావం పరిత్యజ;
అవేహి త్వం సదాత్మాన మఖణ్డానన్ద మవ్యయం;
శరీరపోషణార్థీసన్, య ఆత్మానం దిదృక్షతి,
గ్రాహం దారుధియాధృత్వా, నదీంతర్తుం స గచ్ఛతి.॥

13. దేహాత్మభావమును వదలుటయె దానము, తపము, యజ్ఞము, ధర్మము, ధనము, యోగము, భక్తియు, వ్యోమము, శాంతియు, సత్యము, శక్తియు, మానము, నిష్ఠయు, చావని చావు, జ్ఞానము, సన్న్యాసము, మోక్షము, ఆనందమని యెఱుఁగుము.

శ్లో॥ యో దేహాత్మమతిక్షయో భవతి త
ద్దానంచ, యజ్ఞ, స్తపః,

పుట్టినవాఁడగు, నట్టేఁడు దినముఁ
బుట్టు, నదీనుఁ డా మునిరాజే సతము. ॥

తే॥గీ॥ ఎచటఁ దాఁ బుట్టునో యని యెంచి, తనదు
మూలమౌ బ్రహ్మమునఁ దాను బుట్టువాఁడె
పుట్టినాతఁడు, దినమును బుట్టువాఁడు;
ఆ మునీంద్రుఁడు నూతనుం డరయ నెపుడు. ॥

ద్వి॥ నింద్యమౌ దేహమ్ము నే నను తలఁపుఁ
ద్యజియింపు; మెఱుఁగు నిత్యానందు నిన్ను;
తనుపోషకంబగు తలఁపుతోఁ దన్ను
నెఱుఁగఁ జూచు పురుషుఁ డేఱు దాఁటుటకు
మొసలిఁ దెప్పగఁ గోరు బుద్ధిమంతుండు. ॥

మత్తకోకిల॥ ఇన్నికృష్టశరీర మేనని యెంచు భావము మాపుమా,
నిన్ను నిత్యసుఖస్వరూపుని నే నటంచు నెఱుంగుమా;
తన్నుఁ గాంచుట కెన్నెఱుంగఁగ దేహపోషణబుద్ధితో,
ఎన్న నక్రముఁ దెప్పగాఁగొని యేఱు దాఁటఁ గడంగుటే. ॥

ద్వి॥ దేహాత్మభావమ్ముఁ దిరముగా విడుటె
దానతపోయజ్ఞ ధర్మసంపదలు,
యోగము, భక్తియు, వ్యోమము, శాంతి,
శక్తియు, మౌనము, సత్యము, నిష్ఠ,
సేవని సేవును, జ్ఞాన సన్న్యాస
ములు, మోక్షమానందమును, వత్స! యరయ. ॥

ఉ॥ దానము, యోగముల్, దపము,
ధర్మము, యజ్ఞము, శక్తి, సౌఖ్యముల్,

చిద్వ్యోమాపిచ, సత్యవా, గుత తృప్తా,
ధర్మార్థ కామా అపి,
సన్న్యాసశ్చ, మృతిర్వినాఽపి మరణం,
జ్ఞానంచ, మోక్షోఽప్యసౌ
ధ్యానం, శాన్తిరపి, స్థితిశ్చపరమా,
యోగశ్చ, భక్తిః పరా. ||

14. కర్మవిభక్తివియోగాజ్ఞానము లెవరికి? అని విచారించుటయే కర్మము, భక్తి, యోగము, జ్ఞానము; అట్లు విచారింపఁగా మూలపురుషుఁడు పోవును; ఆ యెని మిదియుఁ బోవును; ఈ తొమ్మిదియు నెప్పుడును లేని తానుగా నిలుచేటయే సత్యము.

శ్లో|| కస్యాస్తీతి కృతిర్విభక్తిరపిచా
జ్ఞానం వియోగశ్చయ
త్తచ్ఛిన్నైవ కృతిశ్చ భక్తిరపిచ
జ్ఞానంచ యోగోఽపిచ
యస్యాంస్యాన్న విచారకోఽప్యహమభిధో
నస్యాత్స్వమస్తంచతత్,
సాసత్తాస్థితి రిత్యవేహి విమలా
స్వాత్మానుభూతిశ్శివా. ||

15. శక్తిచేఁ దాము చలించుటెఱుఁగక సర్వసిద్ధులను దాము చెందుటకై చేష్టించె మత్తుల నటనము, సన్న

మానసము, బుద్ధి, సత్త్వము, ధ
నస్సును, సాత్త్వికము, శాంతి, నిష్ఠయుఁన్,
జ్ఞానను కోర్కె, సాధ్యమమును,
మానవ సౌఖ్యము, సన్న్యసించుటో
మూనుటే కేవలమాత్మ గను
మానస వృత్తిని, సర్వశక్తి కాఁన్. ||

ద్వి॥ కర్మవిభక్తులఁన్ ఘనవియోగమ్ము
సజ్ఞానమొవనికి సని విచారించు
పద్ధతిఁ యే కర్మభక్తియోగములు
జ్ఞానము ; నట్లు విచారింప మూల
పురుషుఁడే యష్టకమును బోవు ; నంత
నే నవ వస్తువు లెప్పుడును లేని
' తాను 'గా నిలుచుటే తథ్యము, వత్స. ||

మ॥ అగణ్యా కర్మవిభక్తులన్ మతివియో
గాజ్ఞానముల్ భూమి నె
వ్వరికం జెన్నుటె కర్మభక్తులగు, న
స్సా, యోగమా, జ్ఞానమా;
మఱి యిట్లెన్నఁగ మూలపూరుషుఁడునున్
మాయుంబుగా, నష్టకం
బరుగన్, దానుగ శేషమై నిలుచుటే
యౌఁగాద సత్యంబోగిన్. ||

ద్వి॥ శక్తిచేతనె తమ చలనంబు, దానిఁ
దెలియకే సర్వసిద్ధులఁ బొందఁ దివురు
మత్తుల నటనంబు మహిఁజూడ " నన్ను

లేపిన ఈ శత్రువు లేమాత్రమని నుడువుచుంటివాని కథకు సమానము.

శ్లో॥ స్వంసర్వేశ్వరశక్తిచాలిత మని
జ్ఞాయోద్యతో యో౽ఖిలాం
సిద్ధిం సాధయితుం సపేవమనుజో
యద్వత్ సపఙ్గుర్న రగి
యో౽వాదీ ద్భవితాత్రశ మోహమమకియా
నేతాన్ విజేతుం రిపూన్
మా ముత్థాప్య నివేశయేర్యది రణే
తేషాం పురస్తా దితి.॥

16. చిత్తశాంతియే సిద్ధమైయున్న ముక్తి; చిత్తవ్యాపారములేక సిద్ధులు లేవు. వానిపై బుద్ధిని బోవిడుచువారు చిత్తచాంచల్యమణఁగిన మోక్షసుఖము నెట్లు పొందఁగలరు?

శ్లో॥ చిత్తోపశమోముక్తిః
సత్యేవంచిత్తచేష్టయాప్యాను
సిద్ధిషు చిత్తం యేషాం
కథంను తేషాం భవేత్సుఖంముక్తేః॥

17. భగవంతుఁడు భూభారమును వహింప దాని నాభాసజీవుఁడు వహించుటెట గోపురవాహిబింబముఁబోలు పరిహాస్యమే యగును. బహుభారవాహి యగు బండిలోఁ బోవు

లేపిన నీ యరు లే పాటి"యనెడు
కుంటి వాని కథకు జంటయే యగును. ॥

ఆ॥వె॥ శక్తిచేతఁ దాము చలియించకే యుండఁగల
సర్వసిద్ధు లొంద జేతనపడెడు
మత్తు నటన "మెత్తునా నన్ను, శత్రు లే
పాటి" యన్న కుంటివాని కీడె. ॥

ద్వి॥ చిత్తశాంతి యగును సిద్ధమా ముక్తి;
చిత్తము వ్యాప్తిఁ జెందక లేవు
సిద్ధులు; వానిపై బుద్ధిగలట్టి
జనులు నా, చిత్తచాంచల్య మణంగు
మోక్షసుఖము నెట్లు పొందుదు, రయ్య?

ఆ॥వె॥ చిత్తశాంతియె గద సిద్ధమా మోక్షమ్ము;
చిత్తచేష్ట లేక సిద్ధు లున్న?
వానిఁ గోరువారు మానసచాంచల్య
మణఁగు మోక్షసుఖము నందఁగలరె?॥

ద్వి॥ ఈశుఁడు భూభారమెల్ల వహింప,
నాభాసజీవి మోయఁగఁ బూనికఁబోలుఁ
బరిహాస్య గోపురవాహిబింబమును;
బహుభారముల మోయుబండిలోఁ జేనుచే

వాఁడు తన భారమును ఆ బండినుంచక తలమీఁదఁ బెట్టు కొని కష్టపడుట యెవరిదోషము ?

శ్లో॥ భూభారంవహతీశ్వరేసతి, వహన్నాభాసజీవస్స్వయం
భారంగోపురధారిబింబసదృశోహాసాయకింనోభవేత్ ?
యానేనాతిభరక్షమేణమనుజోగచ్ఛన్, స్వశీర్షేభరం
ధృత్వాఖేదముపైతిచేద్బహుతరం,కస్యైషదోషోవద॥

18. రెండు స్తనములకు నడుమ రొమ్మునకు అడుగున నుండు కడుపునకుపైన పలురంగులుగల పదార్థము లా యున్నవి. వానిలో నొకటి కలువమొగ్గవలె కుడిభాగమున రెండు వ్రేళ్ల దూరమున హృదయమున్నది.

శ్లో॥ ఉపరిజఠరదేశస్యాపి వక్షోస్తరేచ
వపుషి వివిధవర్ణం షట్కమస్త్యబ్జకానాం
కువలయకలికాభం దక్షిణాంశే నివిష్టం
భవతి హృదయమన్తర్మధ్యతో ద్వ్యఙ్గులాన్తే॥

19. ముఖరుద్ధమైన దానిలోనుండు నల్ప (లేక సూక్ష్మ) రంధ్రమందు రాగాదివాసనలు నిండిన మహాంధకారము గలదు. అన్ని నాడులు ఆ హృదయమును బట్టుకొని యున్నవి. అదియే ప్రాణమనస్తేజస్సులకు స్థానమగును.

శ్లో॥ భవతివదనమస్యత్వావృతం తత్రమధ్యే
వియతి నిబిడమాస్తేఽజ్ఞానరూపంతమిస్రం
ఇహహిసకలనాడీసన్థయోవాసనాశ్చ,
భవతిసదనమేతత్ప్రాణచేతోద్యుతీనాం॥

నందు భారమ్మునుంచే కది తలమీఁద
నిడికొని తపియించెనే ఔవరితప్పగును ?

వ॥ భగవంతుండు వహించుచుండు నవనీభారమ్ముఁ, దాఁ దాల్చిన
ట్లుగ నాభాసుఁడు జీవుఁడనొకఁడు నటయుట్లుకా హాస్యమే, గోపురం
బుగడుకా బూనివహించు బింబమువలెకా; మాటల్ సమస్తమ్ము మో
యఁగనా బండిని మూటనెత్తినిడనే నాదోసమెవ్వారిదో?॥

ద్వి॥ చేనుగవ నడుమ వక్షమునకుఁ గ్రింద
నుదరంబునకు మీఁద నున్నవి యాఱు
పలురంగుల పదార్థములు; వానిలోన
నొక్కటి తాఁ గుడిప్రక్కఁ జెల్వారుఁ
గలువమొగ్గనుబోలి; కల దది రెండు
వ్రేళ్ల దూరంబున; హృదయము పేరు.

తే-గీ॥ చేనుగవ నడుమ రొమ్ము క్రిందెసయుఁ గడుపు
నగ్రమునఁ బలురంగు సామగ్రు లాఱు,
అం దొకటి కల్వమొగ్గ కీడై కుడితటి
నొనరు రెండు వ్రేళులదూరమున హృదయము॥

ద్వి॥ అది ముఖరుద్ధమౌ; నందులో నున్న
యల్పరంధ్రమున రాగాది వాసనల
గాఢంపుఁజీకఁటి కలదావరించి;
యఖిలనాడులు హృది నాశ్రయమొందుఁ;
బ్రాణతేజోమనస్థ్సాన మయ్యదియె ॥

తే-గీ॥ అది విరుద్ధముఖము; దాని యల్పరంధ్ర
మందు రాగాది వాసనాసాంద్రతమము
పరఁగు; నెల్లనాడులు హృదిఁ బట్టియుండు;
హృదియె ప్రాణతేజోమనస్సదన మగును.॥

20. హృత్పద్మగుహాయందు "నేను"గ వెలుఁగు దైవమే గుహేశుఁ డనఁబడువాఁడు. "ఆ గుహేశుఁడే నే" నను "సోఽహం" భావన 'దేహోఽహం' భావనవలె అభ్యాసబలముచేత దృఢపడి, ఆ వస్తువుగ వెలుఁగఁగ నశ్వర దేహము 'నే' ననుకొన్న మిథ్యామాయాంధకారము సూర్యుని యెదుటఁ జీఁకటివలె నాశమగును.

శ్లో॥ వసతి హృదిగుహేశో
నామ యః "సోఽహము"స్మీ
త్యవిరల మనువృత్త్యా
హం సఏవేతిభావః
యది భవతి దృఢాహం
ధీర్యథాఽస్మిన్ శరీరే
రవిమహా సితమోవ
చ్ఛీర్యతేఽసావవిద్యా॥

21. ఈ సర్వము నే పెద్దయద్దమందు ప్రతిబింబించునో జీవులయొక్క యా హృదయ మెది యని యడుగు రాముని కు వసిష్ఠుఁ డి ట్లనియె. రామా, లోకజీవుల హృదయము హేయము ఉపాదేయ మని రెండువిధములు. వాని భేద మును వినుము.

ద్వి॥ హృత్పద్మగుహయందు "నేను"గ వెలుఁగు
నే దైవ మతఁడె గుహేశుఁ డనంగ;
"సోఽహ"మ్మను భావన యభ్యాసకలన
"వస్తువె నే"నన్న యీ భావనరీతి
నతిదృఢం బయి వెల్గ నావస్తువగుచే
ఖరకరు నెదుటఁ జీఁకట్లను బోలి
"ఏను నశ్వర దేహమే" యన్న మిథ్య
మాయాంధకారంబు మాయును, వత్స!॥

సీ॥ హృత్పద్మగుహను గుహేశుఁ డనంబడు
వాఁడె యహంశబ్దవాచ్యుఁ డౌచు
వెలుఁగుచుండును; విధగ నా "నే నె" సో
"సోహ"మ్మనుటకు లక్ష్యార్థమగును;
దేహమే నే నను దృఢత బుద్ధికి నెట్లు
సహజమో యభ్యాససరణి నట్టి
సహజత "నే"నను సత్యవస్తువుపయి
దృఢపడి నీవె యా దివ్యవస్తు
గీ॥ వై వెలుంగఁగ, నశ్వరంబైన దేహ
మగుదు నే నను కల్లమాయాంధకార
ముగ్రకరుని గనుగొని నాశ మొందునట్టి
చీఁకటినిబోలి సమయు విచిత్రముగను॥

ద్వి॥ "ఏ పెద్దయద్దమం దీ సర్వజగము
ప్రతిబింబితమ్మగు, వర్ణనంబొందు
భూతహృదయమంచో,, ముని, దానిఁ జెపుమ"
యనిన రామునికిట్టు లను వసిష్ఠుండు:
జగతి భూతంబుల కగు ద్వివిధంబు
హృదయ ముపాదేయహేయంబు లనఁగ;

22. ఇంతయని పరిమితిగల యీ దేహమందు రొమ్ము లోన నొకచోటనుండు హృదయము హేయము (విడువఁదగినది) అని, చిన్మాత్రముగనుండు హృదయము ఉపాదేయము (కొనఁదగినది) అని యెఱుఁగుము. అది లోపల వెలియందుండును, లో వెలి లేకుండును.

23. అదే ముఖ్యహృదయము. దానియందే యీ జగత్తుండును. అన్నివస్తువుల కద్ద మదియే. ఐశ్వర్యముల కన్నిటికి ఆస్పద మది. కాన, జ్ఞానమే అఖిలజీవుల హృదయము అని చెప్పఁబడును. అది శిలవలె జడమై చెడు దేహాంగమున నొక భాగముకాదు.

24. అందుచే ఆ పరిశుద్ధ జ్ఞానమయహృదయమున మనస్సును ప్రయత్నించి యుంచేఁగ వాయునిరోధనముతో వాసనాక్షయమును సిద్ధించెను.

రామః—

శ్లో॥ బ్రహ్మన్ జగతి భూతానాం
హృదయం తత్కిముచ్యతే
ఇదం సర్వం మహాదర్శే
యస్మిన్ స్తత్ప్రతిబింబతి ? ॥

పరిమితమగు దేహభాగంబునందు
వక్షంబునందున నణువు హేయంబు;
వెలిని లో నుండి సంవిన్మాత్రముగను
వెలిలేక లోలేక వెల్గు హృదయము;
అది యుపాదేయ మ్మటంచు నెఱుంగు
అది ప్రధానంబగు; సంనుంగు జగతి;
అది పదార్థంబుల కగు సద్మముగను
ఎల్లసంపదలకు నిల్లగునదియె;
అఖిలజంతువులకు సంగ్రహ సంవిత్తె
హృదయం బటంచుచు; దేహైకావయవము
నం దొకయంగమై యస్థిరజీర్ణ
జడశిలోపమ మగు నాఁగునా యదియు?
సంవిన్మయంబును సంశుద్ధమైన
హృదయమునన్ సారరీతిఁ జిత్తమ్ము
నుంప స్థిరమ్ముగా, నూడు వాసనలు
ప్రాణసంస్పందమున్, రామ! యణంగు॥

సీ॥ "ఏపద్ధతుద్భవం బీ జగత్తంతయు
సలిగొని వెలుఁగునో నీడగాను
ఈ లోకవాసులౌ నెల్లజీవులకు, నా
హృదయము నసఁబడుచున్నదియు నేది?
చెప్పు" మనియడుగు శ్రీరామునకు ముని
శ్రీవసిష్ఠుం డిట్లు చెప్పె: 'రామ,
ఈ దృశ్యవిశ్వమం దెల్ల జంతువులకు
హృదయము ద్వివిధమ్మనుదురు బుధులు
విను, కొనఁదగినది విడఁదగినది యని
యుండు నాహృదయ; మాయుభయమందు

వసిష్ఠః-

సాధో, జగతి భూతానాం హృదయం ద్వివిధంస్మృతం,
ఉపాదేయంచ హేయంచ విభాగోఽయం, తయోశ్శృణు;
ఇయత్తయాపరిచ్ఛిన్నే దేహేయద్వక్షసోఽన్తరం
హేయం తద్ధృదయంవిద్ధి తనావేకతటేస్థితం;
సంవిన్మాత్రంతుహృదయ ముపాదేయంస్థితం స్మృతం
తదన్తరేచ బాహ్యేచ, నచబాహ్యే నచాన్తరే;
తత్ప్రధానం హృదయం, తత్రేదం సమవస్థితం,
తదాదర్శః పదార్థానాం, తత్కోశ స్సర్వసంపదాం;
సర్వేషామేవ జన్తూనాం, సంవిద్ధృదయ ముచ్యతే
నదేహావయవైకాంశో, జడజీర్ణోపలోపమః;
తస్మాత్సంవిన్మయే శుద్ధే, హృదయే హృతవాసనః
బలాన్నియోజితే చిత్తే, ప్రాణస్పన్దో నిరుధ్యతే ॥

25. సర్వోపాధులు వదలిన జ్ఞానరూపశివుఁడు నేనను నిరంతర శివోఽహం భావనవలన మనస్సులోఁగల సకలాశలను వదలుము.

శ్లో॥ సర్వోపాధి వినిర్ముక్తం,
చిద్రూపంయన్నిరన్తరం
తచ్ఛివోఽహమితిధ్యాత్వా,
సర్వాసక్తిం విసర్జయేత్ ॥

పరిమితిగలదేహభాగము లెన్నియొ లోఁ
బడు హృదయ మదియు విడఁదగినది;
చిన్మాత్రముగ నెల్ల చేతనహృదయమే
గానఁదగినది యనుకొనుమనమున;
అది లోపలను నుండు; నది వెలి నుండు న
య్యది లోపలను వెలినుండు లేదు;
అదియె ముఖ్యహృదయము; మంగుండు నియ్యది;
సకలవస్తువులకునాద్యమదియు,
ఎల్లసంపత్తుల కిల్లగు నది, గాన
నన్నిజీవులకు చిత్తగు హృదయము
గానఁబడు; శిలఁబోలు నస్థిరజడదేహ
మం దొక యవయవమై కాంచనగునె?
అందుచేఁ బరిశుద్ధమగు చిత్స్వరూపమా
నాహృదయమునందు హారముఁబూని

గీ॥ చలమనస్సుంచు సాధనవలన నాయు
వలనమును దనంతట నుపశమన మొందుఁ;
బలుభవములుగఁ బెంపొందు బలము కలిగి
వెలయు వాసనలన్నియు వీడిపోవు॥

ద్వి॥ అన్నియుపాధులు నణఁగినయట్టి
జ్ఞానరూపశివుఁడు నేనన్న సతత
భావనచే మదిఁ బరఁగెడునట్టి
యఖిలాశలను నీవు త్యజియింపు, వత్స!॥

కం॥ సకలోపాధులు వదలిన
యకలంకజ్ఞానరూపుఁ డా శివుఁ డేక ద
ప్పక యని యెపుడు 'శివోఽహ'మ
నుకొనుచో వదలుము సకలమనోగతవాంఛల్॥

26. సర్వావస్థలను విచారించి సత్యమైన పరమపదమును మనస్సున ధరించి, రామా, లోకమునఁ గ్రీడింపుము. నీవు సర్వవస్తువుల తత్త్వమును లెస్సగఁ దెలిసినవాఁడవు. కావున ఆదృష్టితో నీ కిష్టమైనట్లు లోకమునఁ గ్రీడింపుము.

27. ఉత్సాహానందములు గలవానివలె, తాపకోపములు గలవానివలె లోకమున నటింపుము. సర్వాశాపాశములువీడి సర్వావస్థలయందు సముఁడవై వేషమునకుఁ దగినట్లు పనులు బయటికిఁ జేయుచు, రామా, లోకమునఁ గ్రీడింపుము.

శ్లో॥ ప్రవిచార్యదశాః సర్వా, యదతుచ్ఛం పరంపదం
తదేవ భావే నాలంబ్య, లోకే విహార, రాఘవ;
జ్ఞాతవానసి సర్వేషాం, భావానాం సమ్యగ స్తరం
యథేచ్ఛసి తథా దృష్ట్యా, లోకే విహార, రాఘవ;
కృత్రిమోల్లాస హర్షస్థః, కృత్రిమోద్వేగ గర్హణః
కృత్రిమారంభసంరంభో, లోకే విహార, రాఘవ;
ఆశాపాశ శతోన్ముక్తః, సమః సర్వాసువృత్తిషు;
బహిః ప్రకృతికార్యస్థో, లోకే విహార, రాఘవ ॥

28. జ్ఞానముచే నింద్రియజయ మందినవాఁడే సత్యజ్ఞాననిష్ఠుఁడైన యాత్మవిదుఁడు; జ్ఞానాగ్నిమయుఁడు; జ్ఞానవజ్ర

ద్వి॥ దశల నన్నిటి నీవు తద్ద శోధించి
పరము నెఱుఁగుమా పదము భావమున
నాలంబనముగాను; మన్నివస్తువుల
సమ్యగ స్తరము విజ్ఞానము నీకు;
ఆదృష్టిఁగోరి నటు విహరింపు;
ఉల్లాసహర్ష సముద్వేగ గర్వా
ణారంభ సంరంభియగా నిలఁ డనఁగ
నాశలక్ పాశము లన్నియు నూడ
సర్వవృత్తులయందు సమతనుబూని
ప్రకృతి కార్యస్థత బయటికిఁ దోఁప,
రాఘవా, లోకాన రాణఁగ్రీడింపు॥

సీ॥ బహువిధదశలన్ని పరిశీలనము చేసి
సత్సంగపద మెంది తత్పదమును
హృత్తునఁగొని భువి నెన్నడును గ్రీడింపు;
భావములన్నింట భావమదియు
నెఱిఁగితి; వాదృష్టి యెప్పుడును విడువక,
యిలయందు వర్తిలు మిచ్చపగిది;
సంభ్రమ సంతోష సంతాపకోపస
మారంభసంరంభ ధారియనఁగ

గీ॥ వ్యాజముగ విహరింపు లోకమలుఁడగుచు,
నాశపాశములీడియు, నన్నివృత్తు
లందు సమభావముగలిగి, యవనియందు
జీవయుక్తుఁడై, వెలిసాడు, వీర, రామ॥

ద్వి॥ జ్ఞాన మింద్రియజయ మేనికోసంగు
నతఁ డాత్మవిదుఁడు సత్యజ్ఞాననిష్ఠ

ధరుఁడు ; కాలకాలుఁడు ; మృత్యువును జయించినమహావీరుఁడగువాఁడు.

శ్లో॥ విషయప్రతిసంహారం, యఃకరోతి వివేకతః
మృతో౽స్య మృత్యు రితిఖ్యాతః, సవిద్వానాత్మవిత్కవిః
జ్ఞాన సద్భావ సంస్థానః, జ్ఞానాగ్నిః జ్ఞానవజ్రభృత్
మృత్యుహన్తేతి విఖ్యాతః, మహావీరో విమత్సరః॥

29. తత్త్వదర్శికి బలమును బుద్ధియు తేజస్సును, వసంతకాలమందు వృక్షమునకు సౌందర్యాది గుణముల వలె, వృద్ధిఁజెందును.

శ్లో॥ బలం బుద్ధిశ్చ తేజశ్చ
దృష్టతత్త్వస్య వర్ధతే,
స వసన్తస్య వృక్షస్య
సౌన్దర్యాద్యాగుణా ఇవ.॥

30. మనసు దూరమున విడనాడి కథ వినువారివలె వాసన క్షయించిన మనసుగలవారు చేసినను చేయనివారే; వాసనాపూరితమనస్కులు చేయకున్నను కదలని దేహము గలవారయ్యుఁ గలయందు కొండనుండి క్రిందఁబడు వారివలెఁ జేసినవారే యగుదురు.

శ్లో॥ అకర్తృ కుర్వదప్యేత
చ్చేతః ప్రతనువాసనం
దూరం గత మనాజన్తుః,
కథా సంశ్రవణేయథా;

జ్ఞానవజ్రధరుండు జ్ఞానాగ్నిమయుఁడు
కాలకాలుఁడు మృత్యుగర్వభంజనుఁడు ॥
తే॥గీ॥ జ్ఞానమున నింద్రియజయమ్ముఁ గన్నవాఁడె
సత్యసుజ్ఞానముననిల్చుస్వాత్మవిదుఁడు ;
వాఁడె జ్ఞానవహ్నియు, జ్ఞానవజ్రధరుఁడు,
కాలకాలుఁడు మృత్యుఁజెంపు గట్టిమగఁడు ॥
ద్వి॥ దృష్టతత్త్వనకును దేజంబు బలము
బుద్ధియుఁ దాముగా బుద్ధిని గనును;
తిరుపు వసంతవేళరహించునపుడు
అందమాది గుణము లతిశయించెడిని. ॥
ఆ-వె॥ తత్త్వవీక్షకునకుఁ దాముగా వృద్ధియౌ
బుద్ధి బలము తేజు భువనమందు,
కలదుఁగా వసంతకాలము తిరుప్రున
కందమాదిగొనము లడరునట్లు. ॥
ద్వి॥ మనము సంక్షీణవాసన మైనవారు
మనము దూరము పంపి వినువారు కథను
చేసియు వారలు చేయనివారె;
వాసనాపూరితుల్ వర్తింపకున్నఁ,
గదలని దేహంబు గలిగియయున్న,
స్వప్నాన గిరినుండి పడువానిఁ బోలి,
చేయకయున్ననుఁ జేసినవారె. ॥
సీ॥ మనసు వేఱొకచోట మగ్నమై యుండఁగాఁ
గథకు నూఁకొనువానికరణి, మనసు
వాసనారహితమై పలులు సేవ్యానికి
సతఁడు చేసియుఁ జేయునట్టి వాఁడె;

అకుర్వాదపి కర్త్రేవ,
చేతః ప్రఘునవాసనం
నిష్పన్దాఙ్గమపి స్వప్నే
శ్వభ్రపాతస్థితావివ.॥

31. దేహములో నిద్దురించే నాత్మజ్ఞానియొక్క వ్యవహారసమాధినిద్రలు బండిలో నిదురించే వానికి బండిపోవుట, నిలుచేట, విప్పియుండుటలకు సమానమే.

శ్లో॥ సుప్తస్యాత్ర యథా రథే రథగతిః
స్థానంచ తస్య క్వచిత్
తస్యైవాశ్వవియోజనం త్రయమిదం
జానీహితత్త్వద్బుధేత్
దేహేఽస్మిన్ విగతాత్మధీః స్వపితియః
స్వస్మిన్ స్థితోనిశ్చలః
తస్యైతత్త్రితయం క్రియాచ వపుషో
నిష్ఠాపి నిద్రాపిచ.॥

32. జాగ్రత్స్వప్నసుషుప్తు లను మూఁటినే చూచే వారికి జాగ్రత్సుషుప్తి యను నాల్గవదిగఁ జెప్పఁబడు నాతురీయమే వాస్తవమై ఆ మూఁడును లేమిచే తురీయాతీతమగును.

వాసనాభరిత మెహ్వాని మానసము వాఁ
డొకటియు నొనరింపకున్ననైనఁ
గడలని దేహంబుగల్గువాఁ డయ్యును
గలలోన గిరినుండి కాలు జారి

గీ॥ క్రిందఁబడెడువాని క్రియను, సకలంబును
జేసినట్టివాఁడె సిద్ధుఁడౌను;
కానఁ గర్త ననెడు గర్వంబు విడనాడి
నిజము తెలిసికొనుచు నిలువవలయు.॥

ద్వి॥ ఆత్మజ్ఞుఁడై మేనియందు నిద్రించు
మనుజు వ్యవహృతి సమాధి నిద్రలును,
బండి నిద్రించినను బండిపోవుటయు
నిలుచుట విప్పియున్కియు నట్లౌ యట్లె.॥

తే-గీ॥ తనువులోన నిద్రించే నాత్మజ్ఞుని వ్యవ
హారము సమాధి నిద్రయు నరయఁగాను
బండి నిద్రించువాని కాబండిచేనుట
నిలుచుటయు విప్పియునికియువలెనె యుండు.॥

ద్వి॥ కల జాగ్రతయు సుషుప్తు లను నాత్రయమె
చూచువారికి, వత్స! శుద్ధసత్యమ్మ
జాగ్రత్స్వప్నసుషుప్తి వాచ్యము తురీయమ్మ;
అదె తురీయాతీత మాత్రయు లేమి.॥

శ్లో॥ జాగ్రత్స్వప్న సుషుప్తిషు స్థితిజుషాం
యత్తుర్యమిత్యుచ్యతే
జాగ్రత్సుప్తిమయం పదం స్వవిదుష
శ్శాన్తం శివం కేవలం
సత్యం తద్ధిపదం మృషేతరదిదం
త్వాభాసమాత్రంత్రయం
తుర్యాతీత మత స్తదేవమునయ
శ్శంస న్తి సంవిన్మయం.॥

౬౩. జ్ఞానికి సంచితాగామ్యములు కలుగవు; ప్రార
బ్ధము మిగులు ననుట పరుల ప్రశ్నకుఁ బలుకుమాట ; భర్త
పోయిన తర్వాత వైధవ్యమును బొందని భార్య మిగుల
కున్నట్లు కర్తపోయినఁ గర్మత్రయము మిగులదని కనుము.

శ్లో॥ కర్మాగామిచ సఞ్చితంచ విదుషో
నష్టే భ వేతాంధ్రువం
ప్రారబ్ధం నవినశ్యతీతి గదితం
గ్రన్థేషుమన్దాన్ప్రతి
పత్న్యేకా నసుమఙ్గలీ పతిమృతౌ
బహ్వీషు యద్వద్భవేత్,
ఏవం కర్తరి బాధితే ప్రవిలయం
కర్మత్రిధాయాస్యతి.॥

తే-గీ॥ కల మెలఁకువ నిదుర మూఁడె కను జనులకు
నాల్గవదిగ జాగ్రత్సుషుప్తి నాఁబడునది
యా తురీయము; యరయఁగా నదియె సత్య
మగు, యగును దురీయాతీత, మవియు లేమి.॥

ద్వి॥ "జ్ఞానికి సంచితాగాములు లేవు,
ప్రారబ్ధ మొండె పోవకయుండు" ననుట
పరులప్రశ్నకు బదుల్ పలికెడుమాట;
భర్తపోయిన వెన్క వైధవ్యహీన
మెలఁత యొక్కతెయును మిగులని యట్లు;
కర్తపోయిన వెన్కఁ గర్మత్రయంబు
మిగుల దెట్టులునని, మిత్త్రుఁడా! కనుము.॥

తే-గీ॥ జ్ఞాని కుండవు సంచితాగాము, లైనఁ
బరఁగుఁ బ్రారబ్ధమనఁ బరప్రశ్న బదులె;
భర్త చేనఁగా విధవగాని భార్యయున్నె?
కర్త చేసనేని మూఁడును కర్మలున్నె?॥

34. అల్పబుద్ధులకు పుత్త్రభార్యాది సంసారముండు రీతి, విద్వాంసులకు అనేక శాస్త్రసంసారములు ధ్యానమునకు ఆటంకము నొనర్చునవియై లోపలఁగలవు.

శ్లో॥ పుత్త్రదారాది సంసారా
తద్భవ స్త్వల్పచేతసాం
విదుషాం శాస్త్రసంసారో
యోగాభ్యాసస్య విఘ్నకృత్.॥

35. లిపి అనఁగా విద్యఁ నెఱింగిన తాను పుట్టుచోటు ఎదియని యెంచి (తెలిసి) లిపిని అనఁగా తలవ్రాఁతను లేక కర్మను దొలఁగింపఁ దలంపనివాఁడు లిపిని ఎఱింగి అనఁగా జ్ఞానము గలవాఁడైనను ఫలమేమి? అట్టివారు శబ్దగ్రహణయంత్ర (Gramophone) తుల్యులేగాని వేఱెవ్వరు? శోణేశా, చెప్పుము.

శ్లో॥ యాహన్తా లిపి బోధమానమయుతే
జాయేత సేఽయంకుతః
ఇత్యన్విష్య లిపిప్రమార్జనకృతే
మర్త్యో లిపి జ్ఞానవాన్;
మాయాన్ధో నయతేతచే ద్వద లిపి
జ్ఞానాత్ స కిం లబ్ధవాన్
కోవాన్యో స్త్వరుణాచలేశ, భువనే
వాగ్యన్త్రతుల్యోనరః?॥

36. చేదివియు శాంతిని బొందనివారలకన్న చేదువని వారే చాల బ్రదికినవారు; పట్టుకొనుచున్న మదపిశాచము

ద్వి॥ అల్పబుద్ధులకు దారాత్మజులట్లు
విద్వాంసులకు శాస్త్రవితతిరూపమున
సంసారములు వ్యాససాధనాగాధ
కంబులు లోపలఁ గల వనేకములు.॥

తే-గీ॥ అల్పబుద్ధులకు సుతదారాదియుక్త
మైన సంసారముంచెను నట్లనేక
శాస్త్రసంసారముల్ వ్యాససరణి నడ్డ
పఱచినవగు లోనుంగను విద్వాంసులకును.॥

ద్వి॥ లిపి నెఱింగినఁ దాఁ దెలిసి తేసమూల
మెది యని కని లిపి నేఁ దనివాఁడు
లిపి నెఱింగియును ఫలితమేమి కలదు?
శబ్దగ్రహాణాయత్తిసముఁడౌ, శోణేశ!॥

ఉ॥ వ్రాఁత నెఱింగినందులకు
వారక తా ముదయించుచో నదో
ప్రాఁతిగఁ దా మెఱింగి తల
వ్రాఁతఁ దలంగఁ దలంపకున్నచో
వ్రాఁత నెఱింగి లాభమెది?
వాగలు కారాకా శబ్దముద్రిణీ
ఖ్యాతవిచిత్రయంత్రసము
లారయ? శోణగిరీశ! చెప్పుమా.॥

ద్వి॥ చదివియు శాంతిఁ గాంచనివారికన్నఁ
జదువని వారెగా బ్రదికినవారు;

నుండి బ్రదికినారు; చలన మొందు చింతాక్లేశవాక్క్లేశ రోగ ములనుండి బ్రదికినారు; కీర్తిసమ్మానములకొఱకు తిరుగు (పరుగిడు) దేహబాధలనుండి బ్రదికినారు. వారు బ్రదికినది ఒకటినుండి కాదని యెఱుఁగుము.

శ్లో॥ పాణ్డిత్యం సముపేత్యయోఽనభజతే
శాన్తింతతోఽపణ్డితో
మర్త్యో ధన్యతరో మదేనగురుణా
భూతేన నో గృహ్యతే
సమ్మానస్య కృతేఽటనంనకురుతే
క్లేశంచ వాక్చిత్తయోః
నైవాప్నోతిచ నైకతోఽయ మశుభా
న్మర్త్యోహ్యవిద్వాన్నరః.॥

37. అఖిలలోకములను తృణతుల్యముగఁ దలంచిన వారై నిఖిలరహస్యములను కరతలమునఁ గలవారై యున్నను, పొగడ్తయను వేశ్యాదాస్యమునుండి విడివడుట మిక్కిలి దుర్లభము.

శ్లో॥ తృణతులితాఖిలజగతాం
కరకలితాఖిలనిగమరహస్యానాం

మదపిశాచముబారి వదలిపోఁ గనిరి;
చలియించు చింతవంతల విడనాడి
వాక్క్లేశ రోగముల్ వదలిపోఁ గనిరి;
సమ్మానములఁ గీర్తి సాధింపఁబూని
తిరుగుట నగుపట్టి దేహబాధలను
దలఁగి రవ్వారలు తప్పించుకొన్న
దొకదానినుండి కాదోయి? కుమార!॥

సీ॥ చదివినను శాంతిఁగాంచనివారికంటెను
చదువని వారలే చాల బ్రదుకఁ
గనినవారలు; పట్టుకొని పీడకున్నట్టి
మదపిశాచమునుండి బ్రదికినారు
తరళస్వభావ చింతాక్లేశ వాక్క్లేశ
భవరోగములనుండి బ్రదికినారు;
సమ్మానకీర్తుల సమ్మతించుచుఁబడ్డ
లాడు దేహవ్యథ లందునుండి

గీ॥ బ్రదికినా; రిట్లు వారలు బ్రదుకఁగనిన
దొకటినుండియె గాదని యెఱిఁగి తెలుఁగు;
అన్ని బంధకములనుండి యరయవారు
తప్పుకొని బ్రదికిరనుట తథ్యము విను.॥

ద్వి॥ తృణరీతి లోకాల గణనచేసినను,
నఖిలరహస్యముల్ హస్తమందున్న,
ధరను సంస్తుతి వేశ్యదాస్యమ్ముఁ దలఁగు
త్రోవ లభించుట దుర్లభ,మయ్య!॥

చ॥ భువనము లన్నియున్ దృణముఁబోలెఁ దలంచెడువారలైన, గా
గపనిఖిలార్థగోప్యవివరంబు లవెల్లఁ గరస్థమైననున్,

శ్లాఘా వారవధూటీ
ఘటదాసత్వం సుదుర్నిరసం.॥

38. తానులేనివారు ఎవ్వరుగలరు? తన్నెవ్వరేది చెప్పిన నేమి? తన్నుఁ దానే పొగడుకొనినను తిట్టుకొనినను ఏమియున్నది? తాను, ఇతరులు, అని చూడక తన స్థితిని వీడక తా నెప్పుడు తనయందే యుండవలయును.

శ్లో॥ కోవాన్యో భవతి స్వతః (?) స్వ విదుషః
ఠావాత్కృతిః కోఽపిచేత్
నిన్దాం స్వా మథవా నుతిం వితనుతే
నిన్దానుతిర్వా నిజా?
స్వేనో క్తైవహితస్య యః పర ఇతి
స్వ శ్చేత్యకుర్వద్భిదాం
స్వస్మి న్నేవపదే భజత్యవిచలాం
నిష్ఠాంమునీన్ద్రః పరాం.॥

39. అద్వైతభావ మెప్పుడు నుండవలెనే తప్ప అద్వైతాచరణ మెప్పుడును సలుపవలదు. మూఁడులోకములతో అద్వైతముండినను గురువుతోమాత్ర మది కూడదు.

శ్లో॥ భావాద్వైతం సదాకుర్యాత్,
క్రియాద్వైతం నకర్హిచిత్,
అద్వైతం త్రిషులోకేషు,
నాద్వైతం గురుణా సహ.॥

లతను పొగడ్తలన్ వెలవెలాసెని దాస్యమునుండి మోక్షణం
బవుట సరంబు దుర్లభ మగుగాక! జగమ్మున నెల్ల వారికిన్.॥

ద్వి॥ తాను లేనట్టి యేప్రాణియుఁ గలదె?
తన్నెవ్వఁ డేమేని యన్నను నేమి?
తనుఁ దిట్టుకొనఁ దన ఘనతఁ జాటింప
నేమగుఁ? గానఁ దా నితరులం జెనక
తనస్థితి వీడక తన్నెప్పు డెఱిఁగి
తనయందె యున్నచో ధన్యుఁడు, వత్స!॥

తే-గీ॥ తాను లేకున్న వారలు ధరణిఁ గలరె?
తన్ను నెవ రేని యేమేని యన్న నేమి?
పొగడ నేమగుఁ దనుఁ దాన, తెగడ నేమి?
తా నితరులంచు భేదమ్ముఁ దలఁపకుండ,
స్వస్థితిని వీడ కుండుండవలయు నెపుడు.॥

ద్వి॥ చెందు మద్వైతమ్ము చిత్తమునం దెపుడుఁ;
జెంద కద్వైతమ్ము చేష్టయం దెపుడుఁ;
బొందు మద్వైతమ్ము ముల్లోకములను;
గూడ దద్వైతమ్ము గురునితో నెపుడు.॥

తే-గీ॥ చెందు మద్వైత మెప్పుడున్ జింతయందు;
చెంద కద్వైత మెప్పుడున్ జేష్టయందు;
పొంద నద్వైతమగు మూఁడు భువనములను;
గూడ దద్వైత మెప్పుడున్ గురునితోడ.॥

40. సకల వేదాంతసిద్ధాంతసారమును సంగ్రహించి చెప్పెదను వినుము. "నేను" జెచ్చి తానుగ వెలుఁగఁగ తానే మిగిలియుండు వస్తువు.

శ్లో॥ సర్వవేదాన్త సిద్ధాన్త
సారం వచ్మియథార్థతః
స్వయంమృత్వా స్వయంభూత్వా
స్వయమేవావశిష్యతే.॥

ద్వి॥ తతవేదశీర్ష సిద్ధాంతసారంపు
సంగ్రహమ్ము వచింతుఁ జక్కఁగ వినుము;
"నేను" చచ్చియుంతఁ దానుగా వెలుఁగఁ;
దాన శేషించు సద్వస్తువు, వత్స.॥

ఆ–వె॥ సంగ్రహము వచింతు సకలవేదాంతసి
ద్ధాంతసారమునకు; దాని వినుము;
"నేను" జచ్చి తానుగాన భాసిల్లఁగ,
మిగిలియుండు వస్తువగును దానె.॥

పరిశోధనపత్రము

ప్రక్క	పఙ్క్తి	అశుద్ధము	శుద్ధము
2	15	హృదయ మను	హృదయమం దుండుటచేత హృదయ మను
4	4	దృడ్జైవ	దృఢ్జైవ
,,	11	ర్మృత్య	ర్మృత్య
7	5	కల ..... గాదె ;	కల .... గాదె ; పలుచిత్ర నామాకృతులు జూచువారు,
11	6	యాముల	యామ్ముల
35	20	మెప్డ	మెప్పడ
58	14	చ్చీర్య	చ్ఛీర్య
62	20	విసర్జ	వివర్జ